


**108 రకాల నైవేద్యాలతో మహాప్రసాద సమర్పణ**




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 5, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


# బీఆర్ఎస్‌కు ఇంకెన్నాళ్ళు దోచిపెడతారు?



## స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితిని కల్పిస్తా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

2లో

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని,ఆ సొమ్మును ఏం చేశారో చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదన్నారు.

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. గణేష్ నిమజ్జన ఉత్సవాలను పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. గణేశ్ నవరాత్రులు ముగించుకొని నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. గోదావరిఖని గోదావరి బ్రిడ్జీ వద్ద నిమజ్జనం పాయింట్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో గురువారం కలిసి పరిశీలించారు.

# నిఘా నీడలో

## గణేష్ నిమజ్జన శోభాయాత్ర

గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ చర్యలు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

గోదావరి బ్రిడ్జీ వద్ద నిమజ్జన ఏర్పాట్లను,శోభయాత్ర రూట్‌లను పరిశీలించి సిపి

2లో



ధర్మపురి, ప్రభాతవార్త. విద్యార్థుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెల్లంతో కూడిన రాగి జావా ఉదయపు పోషణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.




## విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తాం : మంత్రి అడ్లూరి




కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

## సింగరేణి నాలుగు గనులకు జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

# నిఘా నీడలో

## గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**గోదావరి బ్రిడ్జీ వద్ద నిమజ్జన ఏర్పాట్లను, శోభయాత్ర రూట్‌లను పరిశీలించి సిపి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.** గణేష్ నిమజ్జన ఉత్సవాలను పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. గణేశ్ నవరాత్రులు ముగించుకొని నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. గోదావరిఖని గోదావరి బ్రిడ్జీ వద్ద నిమజ్జనం పాయింట్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో గురువారం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మంచిర్యాల జోన్ పరిధిలో 2334, పెద్దపల్లి జోన్ పరిధిలో 2524, మొత్తం 4858 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ విగ్రహాలను ప్రధానంగా కమీషనరేట్ పరిధిలో 47 నిమజ్జన ప్రాంతాలు ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని అన్నారు. అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షి ంచడం జరుగుతుందని, ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన, శోభాయాత్రలో వాహనాల మూమెంట్‌ను పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని, ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని, కాళ్ల చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని, పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జన సమయంలో పోలీసు వారి సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమ ని సూచించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించు కొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిపి వెంట మంచిర్యాల డిసిపి భాస్కర్, ఎసిపిలు మడత రమేష్, రవికుమార్, ఆర్.ప్రకాష్, సిఐలు, ఎస్ఐలు తదితరులున్నారు.



## విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి, ప్రభాతవార్త.** విద్యార్థుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెల్లంతో కూడిన రాగి జావా ఉదయపు పోషణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఉదయం వేళలో విద్యార్థులకు రాగి జావా అందిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలవుతుందని, దాంతో విద్యాభివృద్ధికి సైతం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంతో రాష్ట్రంలోని 16.20 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజు రాగి జావా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఖర్చును 40 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తుండగా, 60 శాతం శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ భరిస్తుం దని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాగి జావా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలోని మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, తహసిల్దార్ శ్రీనివాస్, మండల విద్యాధికారిని సీతాలక్ష్మి,, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ నిర్వాహకులు పివిఆర్కె శాస్త్రి, నరేష్, మహదేవ్, కొమురయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు

# దోచిపెడతారు?

### స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితిని కల్పిస్తా : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని,ఆ సొమ్మును ఏం చేశారో చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదన్నారు.గురువారంగణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు బండి సంజయ్ మానకొండూరు చెరువు,చింతకుంట కెనాల్,కరీంనగర్ లో పర్యటించారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకుడు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డాట్లు సంజయ్ తెలిపారు...ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారన్నారు. సంజయ్ స్పందిస్తూ "మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? అని ప్రశ్నించారు..కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటు, వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారనీ, మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు."అని ఆయన ఆరోపించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు.ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని కోరారు...




## సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :** జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం రోజున జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారుసీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని రోగి లక్షణాలు రికార్డు చేయాలని ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని సమయ పాలన పాటించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





## 108 రకాల నైవేద్యాలతో మహాప్రసాద సమర్పణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త :** యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు రోడ్డు నెంబర్ 1 వినాయక మండపంలో ఏర్పాటు చేసిన గణనాథునికి గురువారం 108 రకాల నైవేద్యాలతో మహా ప్రసాదాన్ని భక్తులు సమర్పించారు. మందుగా భక్తులు స్వామి వారికి పూలు, పండ్లతో, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 రకాల వంటకాలతో చేసిన మహా ప్రసాదాన్ని స్వామివారికి సమర్పించి, అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంతో మండపం భక్తులతో కిటకిటలాడిరది. ఈ కార్యక్రమంలో బంగారి సరిత, సుంకరి శారద, దేవనపల్లి స్వప్న, లక్ష్మి, మనోలత, లావణ్య, మాధవి, వంగర రూప, వంగర లక్ష్మీ, చవ్వా బాలమణి, సంశెట్టి స్వరూప, పిట్టల సునీత, రణవేన హరీష, దాసరి ప్రమీల, పిల్లల మర్రి సరిత, స్వరూప, శ్రీవాణి, వసంత, గోపనేని విజయలక్ష్మి, అరగొండ వర్షిని పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన తాళ్ల ధర్మారం ఉపాధ్యాయుడు..



**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ళ ధర్మారం పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డా. గొల్లపెల్లి గణేశ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపిక చేసింది అని మండల విద్యాధికారి శిరూప నాగభూషణం తెలిపారు. గణేష్ ప్రస్తుతం ధర్మపురిలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారు. గత 10 సంవత్సరాల నుండి విద్యార్థులకు చేస్తున్న సేవలకు గాను గణేశ్ కు ఈ అవార్డు రావడం పట్ల తన తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బీర్పూర్ మండల విద్యాశాఖ అధికారి శిరూప నాగభూషణం పలువురు అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

**-స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి**
**-సురవరం ఆశయాలు కొనసాగించాలి**
**-మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణలో యూరియా కొరతకు బిజెపి ప్రభుత్వమే కారణమని, తెలంగాణలోని ఆర్ఎఫ్‌సిఎల్ ఎరువుల కర్మాగారాన్ని పట్టించుకోకపోవడం వల్ల దాన్ని మూసివేసారని, దాని నుండి దిగుబడి వస్తే తెలంగాణ రైతులకు కొంతవరకు యూరియా కొరత తగ్గేదని, కానీ కేంద్ర ప్రభుత్వం ఈ కర్మాగారాన్ని నిరక్ష్యం చేసి యూరియా కొరతకు కారణమైందని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన మొదటి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ముందుగా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంటనే తెలంగాణలోని బిజెపి మంత్రులు యూరియా దిగుమతికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రైతులకు యూరియా అందేలా చూడాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెల్లలైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైందని, జీవో నెంబర్ 73 ,74 రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వం వెనులుబాటుతో నిర్వహించలేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి అది అమలు అయ్యేలా చేయాలని కానీ బిజెపి ప్రభుత్వం ఉండగా అది జరిగే పని కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 11 నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులకు అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో సిపిఐ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున అభ్యర్థులను నిలిపి వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ రాజకీయాల్లో కార్మిక, కర్షక వర్గాలకోసం అలుపెరుగని పోరాట యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి అని, ఆయన లేని లోటు సిపిఐ పార్టీకి తీరని నష్టమని సురవరం ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది ఎల్లా గౌడ్, వై వి రావు, కొడెమ్ స్వామి, ఎంప గౌస్, రామ్ చందర్, రాజారత్నం, కడారి సునీల్, మార్కాపురి సూర్య, బాలసాని లెనిన్, చంద్రశేఖర్, ఎం.శంకర్, రమేష్, శ్రీనివాస్, తాళ్లపల్లి లక్ష

---

# తీవ్ర విషాదం... నక్సలైట్‌ల తల్లి మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



నక్సల్స్ గోపగాని ఐలన్న, కుమారస్వామిల తల్లి గోపగాని కొమరమ్మ (92) మృతి చెందారు. ఆమె మరణంతో తుమ్మనపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒక కుమారుడిని గ్రెనేడ్ ప్రమాదంలో కోల్పోయి, మరో కుమారుడు కిడ్నాప్ కావడంతో 37 ఏళ్లుగా అతని కోసం ఎదురుచూసిన ఈ వీరమాత కోరిక నెరవేర కుండానే తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న కొమరమ్మ స్వగ్రా మమైన తుమ్మనపల్లిలో గురువారం ఉదయం కన్నుమూశారు. ఆమె మరణం గ్రామస్తులను, కుటుంబ సభ్యులను తీవ్ర దుఃఖంలో ముంచింది. కమలాపూర్ మండలం గూడూరులో ఏర్పడిన తొలి దళంలో సభ్యునిగా చేరారు. దళంలో పని చేస్తున్న సమయంలోనే గ్రెనేడ్ ప్రమాదంలో ఆయన మరణించారు. మరో కుమారుడు గోపగాని ఐలన్న, పీపుల్స్ వార్ పార్టీకి ఉత్తర తెలంగాణ రీజనల్ కార్యదర్శిగా పని చేశారు. 1988లో హైదరాబాద్ నగరంలో ఆయన అదృశ్యమయ్యారు. ఇది పీపుల్స్ వార్ వర్గాల ప్రకారం కిడ్నాప్ ఘటన. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఆచూకీ తెలియలేదు.

**- కిడ్నాప్ కు నిరసనగా పీపుల్స్ వార్ ప్రతీకార చర్యలు**

ఐలన్న కిడ్నాప్ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, నేడు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు నిరసనగా అప్పటి పీపుల్స్ వార్ పార్టీ నేడు మావోయిస్టు పార్టీ పలు చర్యలకు దిగింది. మొదట మంథని ఎంపీపీ కిషన్ నాయక్, అనంతరం కమాన్ పూర్ ఎంపీపీ రామచంద్ర గౌడ్ లను కిడ్నాప్ చేసి తర్వాత విడుదల చేశారు. ఆ తర్వాత తాడిచెర్ల ఎంపీపీ మలహల్ రావును కిడ్నాప్ చేసి, ప్రభుత్వం స్పందించకపోవడంతో నక్సలైట్లు కాల్చి చంపారు. ఒక ఎంపీపీని నక్సలైట్లు చేసి, ప్రభుత్వం స్పందించకపోవడంతో నక్సలైట్లు కాల్చి చంపారు. ఒక ఎంపీపీని నక్సలైట్లు హతమార్చడం ఇదే తొలిసారి కావడంతో ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. అనంతరం ప్రభుత్వం ఐలన్న కిడ్నాప్ పై ఒక కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ, ఆ కమిషన్ రిపోర్ట్ ను తొక్కిపెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఐలన్న కిడ్నాప్ ను అప్పటి డీజీ వ్యాస్ కారణమని పీపుల్స్ వార్ పార్టీ భావించి, ఆయనను హైదరాబాద్ లో కాల్చి చంపినట్లు అప్పట్లో ప్రకటించింది. ఇన్ని సంఘటనలకు మూల కారణం గోపగాని ఐలన్న కిడ్నాప్ కావడమే. తన కొడుకు ఐలన్న కోసం దాదాపు నాలుగు దశాబ్దాలుగా కళ్లల్లో వత్తులు వేసుకుని చూసిన కొమరమ్మ, అతని ఆచూకీ తెలియకుండానే మరణించడం విషాదకరం. ఐలన్న సోదరుడు గోపగాని లింగన్న ప్రస్తుతం సామాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ వీరమాతకు పలువురు ప్రముఖులు, ప్రజలు నివాళులర్పించారు. ఆమె ధైర్యం, త్యాగం చిరస్మరణీయం అని వారు కొనియాడారు.

---

# ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు

జగిత్యాల ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ పుట్టినరోజు పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. తదుపరి ఎల్ రమణ క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. మరియు శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు ఒక్కరోజు భోజన నిర్వహణ ఖర్చులు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం 7వ వార్డు గౌతమి నగర్ లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసి,7వ వార్డు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ , ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు అవారి శివకేశరి బాబు, దేవేందర్ నాయక్ రాథోడ్, ప్యాక్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు,అల్లాల దామోదర్ రావు,వొళ్ళాల గంగాధర్ , దయ్యాల మల్లారెడ్డి,కోరుకంటి రాము,వనమాల నిరంజన్, గడ్డం లక్ష్మీ ప్రతి, నవ్వోత్ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్,



చెని తిరుపతి, గంగిపల్లి వేణుమాధవ్ , కొట్టిన గంగిపల్లి శేఖర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్, ఎత మత్,తీలిళీ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# నేరాలు-దారుణాలు

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**-రూ.11,840 నగదు, 7 సెల్‌ఫోన్స్ స్వాధీనం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గాంధీ నగర్ వంక బెండ్ ప్రాంతంలోని ఓ ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 7గురిని పట్టుకొని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో దాసరి శ్రీనివాస్, దుగ్యాల మొండయ్య, పాశం విక్రమ్, మహ్మద్ రియాజ్, దాసరి ప్రశాంత్, నేరెళ్ల ఇరుపతి, మాతంగి ఓదెలున్నారు. వీరి వద్ద నుంచి 11,840 రూపాయల నగదు, 7 మొబైల్ ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మానసిక వికలాంగురాలినీ లైంగికంగా వేధింపులకు గురి చేసిన వ్యక్తి పై కేసు నమోదు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 30.08.2025 శనివారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల మధ్య సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి మానసిక వికలాంగురాలు అయిన బాధితురాలిని అదే గ్రామానికి చెందిన కొప్పుల మహేందర్ (35) లైంగిక వేధింపులకు గురి చేసినడని బాధితురాలు యొక్క తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్ఐ సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మ హత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యతో బాధపడుతు మండలంలో ని దట్నూర్ గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య (50) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఆదివారం రోజున ఇంటిలో నుండి వెళ్లగా గురువారం గ్రామ పొలిమేరలోని చింతామణికుంట పక్కన శవం కనిపించిందని గొర్ల కాపర్లు తెలపడంతో పోలీసులు వచ్చి పరిశీలించారు. పురు గుల మందు తాగి ఆత్మహత్య కు పడ్డాడని భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## అంత్యక్రియలకు వెళ్లి వ్యక్తి మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పందిళ్ళ గ్రామంలో గురువారం బంధువుల అంత్యక్రియలకు వెళ్లి స్నానికగిద్ద చెరువులో స్నానం చేస్తూ గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దెబ్బ అనిల్ 31 అదే గ్రామానికి చెందిన ఓ మహిళ ఇటీవల కరీంనగర్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. కుటుంబ సభ్యులు స్వగ్రామం పందిళ్లలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు అనంతరం స్నానానికి వెళ్లిన అనిల్ స్థానిక గిద్ద చెరువులో గల్లంతయ్యాడు పెద్దపల్లి నుండి వచ్చి గాలించిన రాత్రి వరకు అచూకీ లభించలేదు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాజీ సర్పంచులు లావణ్య రమేష్, మదర్ సతీష్, మాజీ ఎంపీటీసీ సదానందం, ఎస్సై వెంకటేష్ పర్యవేక్షి ంచారు. చెరువులో గల్లంతైన దబ్బెట అనిల్ కు భార్య ఉమా కూతుర్లు అన్విత వినూత్న తండ్రి రాజయ్య ఉన్నారు


వార్త VAARTHA CLASSIFIEDS | CLASSIFIEDS

**LOST AND FOUND**

★ నేను ఎక్కల దేవి కుమార్, నా యొక్క పాసుపోర్ట్ నెంబర్ K8252386 కొండాపూర్ గ్రామం, ముస్తాబాద్, మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా యందు పడిపోయింది. ఎవరికైనా దొరికినచో 8106921766 నెంబరు నందు తెలపగలరు.
(Ro.No.21303)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా సిద్ధి బుద్ధి వినాయక సమేత కళ్యాణ మహోత్సవం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని అనుసంధాన గ్రామం అయిన ఎకిన్‌పూర్‌లోని గుడేటికాపు (రెడ్డి) సంఘం భవనంలో రైతు పరివారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని వద్ద గురువారం సిద్ధి బుద్ధి వినాయక సమేత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎకిన్‌పూర్ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం విశేషం.పలువురు భక్తులు, గ్రామ ప్రజలు ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య, సంప్రదాయబద్ధంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. భక్తుల కోలాహలం, మంగళ వాయిద్యాల ధ్వనుల మధ్య జరిగిన ఈ వేడుక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరు సందర్భంగా రైతు పరివారం నిర్వాహకులు మాట్లాడుతూ, "మట్టి వినాయకుని ప్రతిష్ఠించి, సిద్ధి బుద్ధి వినాయక సమేత కళ్యాణం నిర్వహించడం ద్వారా గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేస్తాం" అని తెలిపారు.



## పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంలోని కోజాన్ కొత్తూరు కేశవపూర్ కోమటి కొండాపూర్ ఎర్దండి గ్రామాలలోనీ పరి పసుపు మొక్కజొన్న తదితర పంటలు నీటా మునిగిపోయాయని ఆయా గ్రామాల రైతులు మానుక ప్రవీణ్ కుమార్ గారితో మొరపెట్టుకున్నారు. నష్టపోయిన ఆయా గ్రామాల రైతులు బాసెట్టి లింగన్న బాసెట్టి లక్షీ ్మనారాయణ, రాజా గంగారం, రాజన్న,వెల్లాల నరేష్,నాగన్న, గుండ్ల గణేష్, బెంగాల గంగాధర్, రాజేందర్, రాజశేఖర్, నరసవ్వ మొదలగు పంట రైతుల నష్టాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతులను నష్టపరిహారం చెల్లించాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కటుకం మహదేవ్, రఫీ, మారుతి, గజ్జెల్లి గణేష్, శంకర్, రమేష్, రఫీ పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరి శ్రీమతి సీతామహాలక్షి ్మలు రాష్ట్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖా మాత్యులు ధనసరి అనసూయ సీతక్కను తెలంగాణ రాష్ట్ర సచివాలయం హైదరాబాద్‌లో కలిసి తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిందిగా వినతి అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను సాధ్యమైనంత త్వరంగా పరిష్కరిస్తామని ప్రతినిథి బృందానికి హామీ ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ సేవలు అందించటానికి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఐసిడిఎస్ పరిధిలో అంగన్‌వాడీ సేవలు గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్), పోషక సహాయం అందించేవారిమని అన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బంగారు వెండి పథకాల అందజేత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ అష్టలక్షి ్మ సహిత శ్రీ లక్షీ ్మనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి వినాయకునికి విద్యా గణపతి పూజ నిర్వహించి విద్యార్థులకు కంకణ ధారణ చేపట్టి బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అక్కనపల్లి వీర వెంకట మణికంఠ శ్రీకాంత్ జ్యువెలర్స్ (ఏవిఆర్) ఆధ్వర్యంలో స్వర్ణ రజత పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన చందనగిరి మనోజ్ఞ కు స్వర్ణ పథకం కాసాని నాని కి స్వర్ణ పథకం ఆడెపు గౌతమ్ కు స్వర్ణ పథకం ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన దొంతుల కార్తికేయ కు స్వర్ణ పథకం అందజేశారు ఈ సందర్భంగా ఏవిఆర్ జువెల్లర్ అధినేత మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మునుముందు విద్యార్థులు దీనిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్, అధ్యక్షులు ముత్యాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు, ఉపాధ్యక్షులు పడాల వెంకటేశ్వరరావు, కోశాధికారి చెన్న శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చింతకుంట రాకేష్, ప్రచార కార్యదర్శి నీలకంఠ శ్రీనివాసరాజు, గౌరవ సలహాదారు రేగుల మోహన్, రాజోలి భూమయ్య, తోడూరి సతీష్ గౌడ్, చౌడారపు రాంప్రసాద్, ఆడెపు కిరణ్ కుమార్, అక్కెనపల్లి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు ఇల్లెందుల వెంకట్, రాములు, జక్కుల లక్షీ ్మనర్సయ్య, రాసూరి వేణుగోపాల్, వంగ శ్రీధర్, రాపెల్లి ప్రవీణ్, నల్ల శివ, నునుగొండ రవి, ఆడిటర్స్ సిరిపురం వెంకటేష్ కోటగిరి మహేష్, ఆదర్శనగర్ కాలనీవాసులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## జిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 32 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలం వెంకట్రావుపేట కు చెందిన జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల లయన్స్ క్లబ్ సంయుక్త రేకుర్తి కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 2న నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయగా 32 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి ఇంటి వద్ద చేర్చారు. ఈ వైద్య శిబిరంలో ఒడ్డాడు, రాగోజిపేట, వెంకట్రావుపేట కమ్మరిపేట, భీమారం, రంగాపూర్, గోవిందారం, మేడిపల్లి, జగిత్యాల్, మెట్పల్లి, కట్లెకుంట, గ్రామాలకు చెందిన పేషెంట్స్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, స్థానిక నాయకులు ఎండి సయ్యద్, కొత్తపెల్లి అజయ్, గోపి, ప్రేమ్ జంగిల్ శంకర్, తాటి పెల్లి భూమన్న స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు






## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవికిరణ్, పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్లు మాట్లాడుతూవిద్యార్థులు, ఉపాధ్యాయ



వృత్తిని నిర్వహించి విద్యార్థులు బోధన చేయడం వలన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి పైన ఉన్న బాధ్యత తెలిసి రావడం జరిగిందని, ఉపాధ్యాయ వృత్తి అనేది మిగతా వృత్తులలో లాగా కాకుండా ఉపాధ్యాయ వృత్తి అనేది ప్రపంచంలో అన్నిటికంటే గొప్పదని విద్యార్థులు చెప్పడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రబంధకారిణి అధ్యక్షులు రవి కిరణ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదిన పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఉపాధ్యాయులందరికీ ఒక మంచి గౌరవం లభించడం అనేది ప్రతి బోధకునికి గొప్ప విషయమన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల పాఠాలను మంచిగా నేర్చుకొని సంస్కృతి సాంప్రదాయాలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిరం కమిటీ, సమితి సభ్యులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గల వినాయక నిమజ్జనం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిష్టించిన మట్టి వినాయకుని నవరాత్రులు పూజలు నిర్వహించి గురువారం నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకుని వద్ద కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావులతోపాటు పలువురు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-వినాయక మండపనిర్వాకులు సహకరించాలి**

**-శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలి**

**-పోలీస్ కమిషనర్ గౌస్ అలం**

చొప్పదండి ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే నిమజ్జన వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పోలీస్ కమిషనర్ గౌస్ అలం సూచించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయం సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ లో నిమజ్జన ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు మండప నిర్వాహకులు అందరూ నిమజ్జనానికి పూర్తిగా సహకరించాలని కోరారు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పోలీస్



శాఖకు భక్తులు సంపూర్ణంగా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ జూనియర్ సహాయకులు అంజయ్య పలువురు పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# దాతల సహకారంతో వెలుగులోకి విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణి పేట అరవిందనగర్ జగిత్యాలలో పట్టణానికి చెందిన పబ్బ శ్రీనివాస్ మరియు రేపల్లె హరికృష్ణ మరియు గర్రెపల్లి సంపత్, శ్రీధర గణపతి శర్మ, సురేష్ సహాయ సహకారంతో ఇంగ్లీష్ లెర్నింగ్ బుక్స్ అలాగే విద్యార్థుల ఐడి కార్డ్స్ బెల్టులు , పాఠశాలలో 26 జనవరి మరియు 15 ఆగస్టు జాతీయ పండుగలకు శాశ్వతంగా స్వీట్స్ దాత అలాగే పాఠశాల క్రమశిక్షణ పర్యవేక్షణ కొరకై సీసీ కెమెరాలు సమకూర్చి విద్యార్థుల భవిష్యత్తుకు చేయూతనిస్తున్నటువంటి దాతలకు జగిత్యాల విద్యాశాఖ అధికారి గారిచే సన్మానించడం జరిగినది అలాగే ఫిఫ్త్ సెప్టెంబర్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులందరినీ గౌరవనీయులు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాము సన్మానించి విద్యార్థులకు కోడింగ్ బుక్స్ తో పాటు ఐడి కార్డ్స్ బెల్టులు లర్నింగ్ బుక్స్ ఇంగ్లీష్ పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఉపాధ్యాయులు కృష్ణయ్య రామకృష్ణ ప్రభాకర్ మురళి చంద్రశేఖర్ రమణాచారి మంజులవారిని విజయలక్షి ్మ మంజుల కవిత పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సందయ్య పల్లే గణపతి పూజల్లో పాల్గొన్న ఎస్సై గుంగటి సతీష్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం సందయ్య పల్లే గ్రామంలో స్థానిక ఎస్సై గుంగటి సతీష్, గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా సందయపల్లే గ్రామాన్ని సందర్శించారు గణపతి పూజలో పాల్గొన్నారు ఎస్సై గుంగటి సతీష్, మాట్లాడుతూ పండుగలు స్నేహానికి ప్రతిరూపాలుగా నిలుస్తాయని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు అంతేకాకుండా నేను ఉద్యోగం మీదుగా మొదటి పూజ గణపతి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు యువతను ఉద్దేశించి ముఖ్యంగా యువత నిమజ్జనం సమయంలో మత్తు పానీయాలు సేవించకుండా ఎలాంటి గొడవలకు తావ ులేకుండా మహిళలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అలాగే గ్రామాల్లో సిసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల శోధనకు సీసీ కెమెరాలు ఎంతగానో తొడ్పడుతాయన్నారు.ప్రజలు పోలీసులకు ఫ్రెండ్లీగా సహకరించాలని ఎస్సై కోరారు. చందయ్యాపల్లె, గ్రామస్తులు ఎస్సై సతీష్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, నాయకులు గట్టు గాంగారం, బుర్ర రమేష్, కోరేపూ నర్సయ్య, లక్ష్మా రెడ్డి, గాదే శంకరయ్య ,రాచర్ల మల్లయ్య, దమ్మా లక్ష్మణ్, గడ్డం నారాయణ,దశరథ రెడ్డి, మ్యాకల వెంకటేష్, గాదే మహేష్,చల్ల తిరుపతి,గడ్డం మహేష్, ప్రభాకర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియు మండల నూతన కమిటీ

చందుర్తి-ప్రభాతవార్త:



ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి చందుర్తి మండలం మూడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టియు మండల శాఖ ఎన్నికల ను,ఎన్నికల పరిశీలకులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారి రేవోజు సదానందం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎస్టియు చందుర్తి మండల అధ్యక్షులుగా జావీద్, మండల ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్ సాగర్ రెడ్డి, కోశాధికారిగా సాగర్, ఆర్థిక శాఖ సభ్యులుగా రమేష్, మండల ఉపాధ్యక్షులుగా ఈగ శ్రీనివాస్, మండల మహిళ ఉపాధ్యక్షులుగా స్వరాజ్య లక్షి ్మ, జిల్లా కార్యదర్శులుగా రమణ, నరెందర్, శ్రీనివాస్, మండల కార్యదర్శులుగా కార్తీక్, రాజ్ కుమార్, సంజీవ్, శ్రీలత లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో గత సంవత్సర స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలన్నారు. ఈ సంవత్సరం స్కావెంజర్ల నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.

# సమాజ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

-దేవంపల్లి ప్రిన్సిపాల్ జగన్నాథం

మానకొండూర్, ప్రభాతవార్త:



సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులని దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ గోలి జగనాదం, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువాల కప్పి, పెన్నులను బహుకరించి ఘనంగా సన్మానం చేపట్టారు. ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుల యొక్క గొప్పతనం వారి సేవలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో ఉపాధ్యాయులను గొప్పగా గౌరవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమరయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేణుక, పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ రేనుకుంట బాబు,ట్రెజరర్ పుల్లూరి సతీష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆవుల శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ సభ్యులు అండ్ తల్లిదండ్రులు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాలా జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం 38 వ వార్డులో గోల్డెన్ స్టార్స్ గణేష్ మరియు 36 వ వార్డులో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో హాజరైన తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వీరి వెంట మాజీ కౌన్సిలర్స్ దాసరి లావణ్య ప్రవీణ్, అల్లే గంగసాగర్, మరియు , గట్ల రమేష్ ప్రేమలత, సోమ ఉదయ్, గట్ల రాకేష్ ,మరియు నాగుల భాస్కర్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు, ప్రజలు, తదితరులు, ఉన్నారుఅలాగే జగిత్యాల పట్టణం 36వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆడెపు వాణి వారి ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో హాజరై శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అపర్ణ, నాయకులు, తదితరులు, ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోబోధించుటకు దరఖాస్తులు ఆహ్వానం

బుగ్గారం ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా మంజూరైన పూర్వ ప్రాథమిక పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధకులు, ఆయాలు గా పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాల బుగ్గారంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి అనుమతిలో ఈ పాఠశాలలో ఒక బోధకులు, ఒక ఆయా ను నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బోధకులు గా పని చేయుటకు ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండాలి. పూర్వ ప్రాథమికఈసిఈ లేదా ప్రాథమిక విద్య కోర్సు చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆయాగా పని చేయుటకు 7 వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులు. వయస్సు 18 సంవత్సరాల నుండి 44 సరాొల వరకు ఉండాలి. దరఖాస్తులను బుగ్గారం మండల విద్యాధికారి కార్యాలయంలో ఈ నెల 6 వ తేది సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ఇతర వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయం బుగ్గారం లో సంప్రదించగలరు. స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

# ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ సలీమ్‌కు మెట్ పల్లి డిఎల్పీవో గా అదనపు బాధ్యతలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోనిఇబ్రహీంపట్నం ఎంపీడీఓ గా పనిచేస్తున్న మహమ్మద్ సలీం ను మెట్ పల్లి డివిజనల్ పం చాయతీ అధికారి (డిఎల్పీవో) గా అదనపు బాధ్యతలు చేపట్టాలని మహమ్మద్ సలీమ్ ను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా, డిపివో మదన్ మోహన్ గురువారం ఎంపీడీఓ సలీమ్ కు నియామక పత్రాన్ని అందించినట్లు తెలిపారు.



# గురువు కృషి వెలకట్టలేనిది





### -సరస్వతి శిశుమందిర్ అధ్యక్షులు బిజ్జారపు మురళి

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:

గురువుల కృషి వెలకట్టలేనిదని,మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇవ్వాలని సరస్వతి శిశుమందిర్ అధ్యక్షులు బిజ్జరపు మురళి పేర్కొన్నారు.సెప్టెంబర్5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ లో గురువారం ముందస్తు గా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బిజ్జారపు నవీన్ హాజరయి,జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ..మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు.శిశుమందిర్ గౌరవ అధ్యక్షులు పోహర్ తుక్కారాం మాట్లాడుతూ..సమాజంలో గురువుకు ఉన్న స్థానం చాలా గొప్పదని,గు అంటే చీకటి, రు అంటే పోగొట్టేది అని అర్థం అన్నారు.మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అని కొనియాడారు.కార్యక్రమంలో భాగంగా ఆచార్య వేషధారణలో విద్యార్థులు పాఠాలు బోధించారు.అలాగే మాతాజీ(ఉపాధ్యాయిని)లను, విద్యార్థులు,తల్లిదండ్రులుసత్కరించి,బహుమతులు అందచేశారు. ఈకార్య క్రమంలో సరస్వతి శిశుమందిర్ కార్యదర్శి గాజంగి రామకృష్ణ, సహాయ కార్యదర్శి బచ్చు రవితేజ,మాతాజి లు లావణ్య,పూజిత,రష్మిత,మమత, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల పల్లెలో విష జ్వరాలు

### -భయపెడుతున్న మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్‌లు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరాములపల్లిలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలతో రోజురోజుకూ జ్వర బాధితులు పెరుగుతుండడంతో గ్రామ ప్రజలు హడలెత్తిపోతున్నారు. శ్రీరాములపల్లి గ్రామంలో విష జ్వరాల బారిన పడ్డ వారు జగిత్యాల లోని పలు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమకాటు, వైరల్ ఫీవర్, విష జ్వరాలతో గ్రామ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూకడుతున్నారు.చాలా చోట్ల నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనపడడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో గ్రామానికి చెందిన బాధితులు మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ భారిన పడి చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గ్రామంలో జ్వరాల నిర్మూలన కోసం మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేస్తున్నట్లు గొల్లపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు.సంబంధిత అధికారులు పారిశుధ్యం ,నీటినిలువలు, డ్రైనేజీలో దోమల నివారణకు శ్రద్ధ చూపాలని బాధిత కుటుంబాల సభ్యులు, గ్రామస్తులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. తదుపరి ఎల్ రమణ క్యాంప్ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. మరియు శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు ఒక్కరోజు భోజన నిర్వహణ ఖర్చులు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం 7వ వార్డు గౌతమి నగర్ లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసి,7వ వార్డు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ , ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు అవారి శివకేశారి బాబు, దేవేందర్ నాయక్ రాథోడ్, ప్యాక్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు,అల్లాల దామోదర్ రావు,వొళ్ళాల గంగాధర్ , దయ్యాల మల్లారెడ్డి,కోరుకంటి రాము,వనమాల నిరంజన్, గడ్డం



లక్ష్మీ ... మ్రపతి, నవ్వోత్ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, చెని తిరుపతి, గంగిపల్లి వేణుమాధవ్ , కొట్టిన గంగిపల్లి శేఖర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్, ఎత మత్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల నియోజకవర్గంలో పట్టణాలలో పలు గ్రామాలలో గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందజేశారు కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






## వర్ష కొండలో ఉపాధ్యాయులకు సన్మానం



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా తరగతులు బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులను మాజీ ఎంపిటిసి పొనకంటి వెంకట్ శాలువాలతో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, గణేష్ , గడ్డం గంగారెడ్డి , ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, ఉపాధ్యాయులు కృష్ణంరాజు, రజిత, నవత, శరణ్య, ప్రవళిక, పాల్గొన్నారు.

## పార్టీ కోసం శ్రమించి పని చేయాలి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన మొగిలిపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్ ఉపాధ్యక్షులు మోరపాక ధర్మరాజు అభినందించి శాలువాతో చిరు సన్మానం చేయడం జరిగింది. అలాగే రానున్న స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గ్రామాల్లో మరియు బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపితం చేయాలని తెలుపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మొగిలిపేట గ్రామ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి 51 ప్రసాదాలతో నైవేద్యం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండపం లో వినాయకుడికి గురువారం 51 ప్రసాదాలతో భక్తులు నైవేద్యం సమర్పించారు.ఈసందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి,సాయంకాల వేళ గణపయ్యకు నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక కార్యనిర్వహణ కమిటి సభ్యులు,మహిళా భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం పరిధిలోని సర్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 17వ బెటాలియన్ చెందిన ఖిఎఖి కంపెనీ సిబ్బంది, అధికారులు గురువారం ఉచితంగా పుస్తకాలు, పెన్ను లు.అందజేశారు. 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సురేష్ సూచనల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, ప్లేట్స్ యూనిఫాం టై, బెల్ట్ మరియు షూస్, ఇతర స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎ కంపెనీ ఆర్.ఎస్.ఐ తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెటాలియన్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు అండగా ఉంటామని ఈ గ్రామాభివృద్ధికి కూడా తమ సహకారం



ఉంటుందని హామీ ఇచ్చారు . ఈ గ్రామానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ చెందిన ఎ కంపెనీ సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు.




## ఉత్తమ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గా రాజగోపాల్ కు అరుదైన గౌరవం

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

పాలిటెక్నిక్ కళాశాలలో పదవీ విరమణ పొందిన డాక్టర్ బి. రాజగోపాల్, విశ్రాంత ప్రిన్సిపల్ కు అరుదైన గౌరవం దక్కింది. వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 42 సంవత్సరముల 5నెలల సుధీర్ఘ సేవలు అందించి గత సంవత్సరము పదవీ విరమణ పొందిన డాక్టర్ బి. రాజగోపాల్, రెటైర్డ్ ప్రిన్సిపల్ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గా అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 4న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో ప్రశంసనీయం అని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి. ప్రభాకర చారి అన్నారు. సాంకేతిక విద్య శాఖలో చేసిన సేవలను అయన ప్రశంసించారు .



## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల పరిధిలోని నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారము వైద్య శిబిరం నిర్వహించారు. వసతి గృహం లోని 446 విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు చేశారు. అందులో 24 మంది విద్యార్థినులకు జలుబు, దగ్గు, చర్మ సంబంధ వ్యాధులు, కడుపునొప్పి, జ్వరమున్నట్లు పరీక్షి ంచి వారికి మందులు అందజేశారు. దాదాపు 40 మంది విద్యార్థినిలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్ లతోపాటు వైద్య సిబ్బంది భారతి , శిల్ప, హేమలత, కల్పలత లతో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పంటల సాగు విస్తీర్ణం పరిశీలన

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



202526 వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలు సర్వే నెంబర్ వారీగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు మంగళవారం పేర్కొన్నారు. డిజిటల్ సర్వేలో భాగంగా వల్లంపట్ల,కంది కట్కూరు,కిష్టా రావుపల్లె గ్రామాల్లో పంటల సాగు పరిశీలించారు.వల్లంపట్ల గ్రామంలోసాగు చేసిన పంట పొలాలు క్షేత్ర స్థాయిలో సందర్శించి ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ క్రాప్ సర్వే విధానం లో ఆన్లైన్ చేశారు.ఈ సందర్భంగా రైతులు పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే సహాయ పథకాలు, పంట అమ్మే సమయములో మద్దతు ధర పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమం లో అధికారులు రవళి,లలిత, రైతులు పాల్గొన్నారు.

## గణపతి మండప నిర్వాహనకు నగదు అందజేత

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల నిర్వహణకు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి 55 వేల నగదు అందించారు.గ్రామంలోని అన్ని గణపతుల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గణపతి మండపాల దగ్గర పూజలు నిర్వహించి తనవంతు సాయం అందజేశారు.గణపతి నవరాత్రుల్లో భాగంగా మండపాలను సుందరంగా ఏర్పాటు చేసి,ప్రతీ రోజు పూజలు నిర్వహించి ఆ గణనాథున్ని అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే మీ అందరిపై ఆ విగ్నేశ్వరుని దీవెనలు ఎప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాని అన్నారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు పాల్గొన్నారు.

## ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంగులపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలోని అంతర్గత శక్తులను వెలికి తీయడానికి దోహదపడేది విద్య అని, అటువంటి విద్యను బోధించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి, భారత దేశ ఔన్నత్యానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తిని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం ప్రభాకర్, పాక ధర్మపురి, వాణి, శ్రవణ్ కుమార్, ఆదివిష్ణు, బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్ ,కృష్ణ ప్రసాద్ ,మహేష్, జగన్నాథం, శైలజ,భార్గవి, దీపిక, రమ్య, రవీందర్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలమ పోకడలు తగ్గించుకోవాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావు తమ వెలమ పోకడలు తగ్గించుకోవాలని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను ఫ్లెక్సీలో పెట్టకుండా దళిత జాతి మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదన్నారు.పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.గత పది సంవత్సరాలనుంచి పార్టీని బ్రతికిస్తూ,నీలాంటి వెలమ దొర పోకడలను మట్టి కరిపించి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యునిగా గెలిచిన చరిత్ర మా నాయకుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మీకు కూడా పార్టీలో టికెట్ అధిష్టానం తో ఇప్పించి మీ వెనకాల ఉండి మీకోసం ఆహర్నిశలు కష్టపడ్డ వ్యక్తికి ఇలా చేయడం తగదని,మర్యాదగా మా ప్రజానాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణకి క్షమాపణ చెప్పకపోతే ఇంటిని ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.

## న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

జోగిన పెల్లి సంతోష్ రావు పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్ల సంఘటన జరిగి నేటికీ 9 సంవత్సరాలు గడిచిందని,కవిత చేసిన వ్యాఖ్యలను ఆసరాగా చేసుకున్న నేరెళ్ల బాధితులు.. నేరెళ్ల ఘటనకు కేటీఆర్ కు ఎలాంటి సంబంధం లేదని, జోగిని పెల్లి సంతోష్ రావు,ఎస్పీ విశ్వజిత్ కంపాటి, ఎస్సై రవీందర్రావు లపై తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో నేరెళ్ల బాధితుడు కోల హరీష్ ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పక్షాన

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.దవాఖానాను పరిశీ లించారు.మందుల నిల్వలు,ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో కుటుంబ సభ్యులు పరిసరాలను పరిశుభ్రంగా చూసుకునేలా సిబ్బంది తగు సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు.అనంతరం మండలములోని దాచారం గ్రామములో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో డాక్టరు సంపత్, రామకృష్ణ,హెచ్ఈవో వెంకటరమణ,సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం అన్నదా న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు . కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీ ్మరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి వినాయక మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండల కేంద్ర ంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద మోర శ్రీహరి,మోర లక్ష్మీ ్మరాజం,మోర రవీందర్ లు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ అన్న ప్రసాద్ కార్యక్రమానికి భక్తులు,వివిధ పార్టీల నాయకులు,స్థానిక అధికారులు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అన్న ప్రసాద కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను మోర శ్రీహరి,మోర లక్ష్మీ ్మరాజం,మోర రవీందర్ లు ఘనంగా సన్మానించారు.ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,ఎస్ఐ ఉపేందర్ చారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం,బొల్లి రామ్మోహన్,కోడి అంతయ్య,జాలగం ప్రవీణ్,అంకారపు రవీందర్,మచ్చ శ్రీనివాస్,పెద్దూరు తిరుపతి,లింగాల భూపతి,ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,మోర రాజు,బండి జగన్,రాపల్లి ఆనందం,సామల రమేష్,మచ్చ ఆంజనేయులు,సత్యనారాయణ రెడ్డి,అంకారపు మహేష్,సుద్దాల కరుణాకర్,సుద్దాల శ్రీనివాస్,భక్తులు,పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా రవీందర్ రెడ్డి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా రవీందర్ రెడ్డి ఏక గ్రీవంగా కందికట్కూరు మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రవీందర్ రెడ్డి విద్యార్థులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఎన్నికయ్యారు.మరింత భాధ్యతగా పని చేస్తానని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# చేయూత పింఛన్లపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త





పింఛన్ల పంపిణి లో పారదర్శకంగా చేయాలని అసలైన లబ్ధిదారులకు పింఛన్లు అందేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉన్నాదని రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు అన్నారు జగిత్యాల జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మున్సిపాల్ వార్డు ఆఫీసర్లు పంచాయితీ సెక్రటరీలు పోస్టల్ డిపార్ట్మెంట్ బి. పి. యం. లు చేయూత పెన్షన్ సెక్షన్ అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వివిధ రకాల చేయుత పింఛన్లు పంపిణి చేయడం జరుగుతుందని ఈ పింఛన్లు అసలైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అలాగే పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపిణి చేసే ప్రక్రియ కూడా సక్రమంగా పంపిణి అయ్యేలా చూడాలని అన్నారు అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత మాట్లాడుతూ జిల్లా లో 2,21847 ల పింఛన్ల పంపిణి జరుగుతుందని 48 కోట్ల రుపాయలు ప్రతి నెల పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ మాట్లాడుతు పోస్టఫీస్ ద్వారా 26438 పింఛన్లు పంపిణి చేయడం జరుగుతుందని పింఛన్లు తీసుకునే వారిలో చనిపోయిన వారు ఉంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలాని అన్నారు ఈ కార్యక్రమంలో సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి పి. సునీజిల్లా పెన్షన్ అధికారి నాగేశ్వర్ రావుజిల్లా సెర్ప్ అధికారులు ఆయా శాఖల మండల స్థాయి, గ్రామ స్థాయి ఆదికారులు తదితరులు పాల్గొన్నారు

# వర్షపు నీటితో నిండిన చెరువును పరిశీలించిన మాజీ జడ్పీ చైర్పర్సన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలోని చెరువును మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు పొరండ్ల చెరువు నిండి తూము లో బండలు చెత్త ఇసుక లతో నిండి ఉండి నీళ్ళు బయటకు రాక చెరువు వెనకాల ఉన్న పొలాలు అన్ని నీట మునిగిపోయి తీవ్ర పంట నష్టం జరిగిందని తూము మరమ్మతులు చేపట్టి శెట్టర్ బిగించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు గతంలో కేసీఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి రైతులను మత్స్యకారులకు బడుగు వర్గాల ప్రజలకు జీవనోపాధి కల్పించిన నాయకుడు కేసీఆర్ అని ఈ అసమర్ధ ప్రభుత్వం గద్దె ఎక్కినపడి నుండి తట్టెడు మట్టి కూడా తీయలేదు అన్నారు ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్ళించేదూకే కేసీఆర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు మహేష్ కర్నాల శీను గొల్లపల్లి లింగన్న బాలకృష్ణ పవన్ రవి చందు గట్ల బాలు ముద్ద మల్లేశం అశోక్ గంగరాజం లక్ష్మణ్ నరేష్ శ్రీకాంత్ శాంతక్క రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయునికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలోని మోడల్ స్కూల్లో పిజిటి జువాలజీగా పనిచేస్తున్న చిలుకూరి శివకృష్ణ కు రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ డే సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసింది గత పది సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా ధర్మారంలో ఉపాధ్యాయునిగా పనిచేశారు ఉపాధ్యాయ వృత్తిలో చేరినప్పటి నుంచి విద్యార్థులను ఆకట్టుకునే విధంగా బోధన చేస్తూ ఎన్నోసార్లు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్లలో విద్యార్థులకు బహుమతులు పొందే విధంగా కృషి చేయడం జరిగింది శివకృష్ణ మార్గదర్శకం లో విద్యార్థులకు ఎన్నో అవార్డు రావడం జరిగింది స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2022 లో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతిస్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2023లో టాప్10 లో నిలిచారు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డులలో నాలుగు సార్లు రాష్ట్రస్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ లో ఒకసారి రాష్ట్రస్థాయి జవహర్ లాల్ నెహ్రూ సైన్స్ అండ్ మ్యాస్ ఎగ్జిబిషన్ లో ఒకసారి విద్యార్థులు పాల్గొనేలా కృషి చేశారు గతంలో విద్యాశాఖ నుండి పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు టెక్ మహీంద్రా సైన్స్ అకాడమీ హైదరాబాద్ ట్రాన్స్ఫర్మింగ్ ఎడ్యుకేషన్ అవార్డు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు ప్రధానం చేశారు గతంలో జాతీయ స్థాయిలో హర్యానాలో జరిగిన ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొన్నారు ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎడ్యుకేషన్ లో ఇంటర్నేషనల్ పబ్లికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పుడు నుండి ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించాలని కల ఉండేది అని ప్రస్తుతం ఉపాధ్యాయునిగా విద్యార్థుల కలలను నెరవేర్చడమే ఆశయంగా పనిచేస్తున్నానని తెలిపారు. గత 11 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవ చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన శివకృష్ణకు శుక్రవారం రోజున శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకోనున్నారు ఈ ఎంపిక పట్ల తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం శివకృష్ణ ను అభినందించారు



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. తత్వవేత్తగా, ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా ఆయన దేశానికి అందించిన సేవలను అధ్యాపకులు కొనియాడారు. విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి స్వయంపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. టీచర్లుగా మారిన స్టూడెంట్లకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కే.తిరుపతిరెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా, సునిత, సుమేర, శిల్ప, శ్రీలత, మాధవి, రాజయ్య, సాజిద్, మజీద్ తదిరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## వాసవి యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

### పాల్గొన్న పట్టణ ఎస్సై కుమారస్వామి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



గణపతి నవరాత్రోత్సవములు సందర్భంగా పట్టణంలో టవర్ సర్కిల్ శివవిధి వాసవి యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్న ప్రసాదము పట్టణ ఎస్సై కుమారస్వామి పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా మహా అన్నప్రసావితరణ కార్యక్రమం భక్తి శ్రద్ధమధ్య ఘనంగా నిర్వహించారు. గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ...గణపతి నవరాత్రులుఐక్యతకు ప్రతీక. ఇలాంటిసమయాల్లో అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలునిర్వహించడం ద్వారా భక్తి, సేవ, సౌహార్ధం పెంపొందుతుందనీ సామాజిక స్ఫూర్తిని పెంచడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు, యూత్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,బొల్లం విజయ్,వెల్ముల ప్రకాష్ రావు ,పి.సి.హన్మంత రెడ్డి,ఆశోక్ రావు, దిండిగాల విఠల్,ఎం.డి.యాకూబ్ తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని జగిత్యాల ,పెగడపల్లి,ధర్మపురి,సారంగపూర్ ,బుగ్గారం మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు,కోడళ్ళు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

## జిల్లాస్థాయి దిశా కమిటీ సభ్యులుగా పాత రమేష్ ఎన్నిక

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కోల్వాయి గ్రామానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పాత రమేష్ జిల్లా స్థాయి దిశా కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్టు తెలిపారు. పాత రమేష్ గతంలో బీర్పూర్ తాజా మాజీ జెడ్పిటిసి గా ప్యాక్స్ చైర్మన్ గా పనిచేశారు. ప్రస్తుత బిజెపి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నారు. తన నియామకం పట్ల పాత రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి, మాజీ అధ్యక్షులు సత్యనారాయణ రావు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి కి ధన్యవాదములు తెలిపారు.

# కొత్తపల్లి-హుస్నాబాద్ 4 లైన్ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




కరీంనగర్ (కొత్తపల్లి)-హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం వేగవంతం కోసం అవసరమైన చర్యలపై కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే మార్కింగ్ పూర్తయినందున ఎలక్ట్రికల్ వర్క్స్, బావుల పూడ్చివేత, చెట్లు కత్తిరించడం వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఇప్పుడున్న రహదారిని వెడల్పు చేస్తున్నందున గ్రామాల నుంచి వెళ్తున్న రహదారి నిర్మాణం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని అన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించడం, కొత్త లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న ఈ రోడ్డు కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి తదితర గ్రామాల పరిధిలో రోడ్డును ఆనుకొని ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్అండ్ బి ఈఈ నరసింహాచారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



రామడుగు మండలం దేశరాజుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను (జడ్పీహెచ్ఎస్), అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఏడవ తరగతిలో మ్యాథ్స్ పాఠం వింటున్న విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. సబ్జెక్టును పిల్లలకు బోధించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో మెళకువలతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయురాలికి సూచించారు. పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్, షూ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి ఉన్నారు.

**పల్లె దవాఖాన సందర్శన:**

రామడుగు మండలం దేశరాజుపల్లి "పల్లె దవాఖాన"ను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అక్కడ వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులతో మాట్లాడి పల్లె దవాఖానా సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. పల్లెలో బీపీ, షుగర్ వంటి వ్యాధులు ఉన్న వారి వివరాలు సేకరించి ఉచిత మందులను ప్రతినెలా అందజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

## పారమితలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కంటే ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్కశక్తి ఉపాధ్యాయునిదే అని తెలిపారు. ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. కర్తవ్యాన్ని గుర్తుంచుకుని, దానికి అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. విద్యార్థులు వారి వారి అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను, విలువలను వారి వారి మాటల్లో పంచుకున్నారు. అనంతరం పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనుకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వి. యు. యం. ప్రసాద్, టి. యస్. వి. రమణ, వినోద్‌రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడుప్రశాంత్, బాలాజీ, గోపిక్రిష్ణ, శ్రీకర్, కవితాప్రసాద్, శర్మిష్ఠ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో వర్షం కురిస్తే రోడ్లు చిత్తడే

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లో వీధుల్లో గడ్డి ఎపుగా పెరిగి ప్రమాదకరంగా మారిందని గ్రామ ప్రజలు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. లంబాడిపల్లి గ్రామానికి వెళ్లే దారి రోడ్డు సమీపంలో పెరిగిన గడ్డిని చూస్తే తెలుస్తుంది. వర్షం కురిస్తే అక్కడ నీరు నిలిచి ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఐకేపీ కార్యాలయం ముందు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు బాగా లేదని గుంతలు ఎక్కువగా కావడం వలన ఇబ్బందులు పడవలసి వస్తుందని, రాత్రి సమయం లో ప్రమాదాలు జరిగి గాయాలు అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యలపై పంచాయతీ కార్యదర్శి దృష్టి సారించి, సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని చిగురుమామిడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మండలంలోని మన్నెంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు గురువారం మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాతలు అని అన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందజేసే గురువుల పాత్ర అనన్యమని కొనియాడారు. డాక్టరైనా, సైంటిస్ట్ అయినా, బిజినెస్‌మెన్ అయినా, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి, రాష్ట్రపతి అయినా అందరూ గురువు తీర్చిదిద్దనవారే అని పేర్కొన్నారు. గురువు చేతిలోనే దేశ భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు బంగారు బాటలు వేయాలని కోరారు. గురువులకు చేసే సేవ దైవ సేవతో సమానమని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అందరిని శాలువా లతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, మంజుల, ఉపాధ్యాయులు, నాయకులు నార్ల అశోక్, బోయిని శ్రీకాంత్, అశోధ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లంపల్లిలో పడకేసిన పారిశుధ్యం

చిగురుమామిడి, ప్రభాతవార్త:

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామం లో పారిశుధ్యం పడకేసింది. డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తంగా మారిందని స్థానికులు ప్రభాత వార్తతో ఆరోపిస్తున్నారు. వీధి దీపాలు పూర్తి స్థాయిలో వెలగడం లేదని, వీధుల్లో గడ్డి పెరిగిందని పరిసరాలు పూర్తిగా ప్రమాదకరంగా మారాయని అంటున్నారు. అసలే వర్షాలు కురుస్తున్న వేళ చీకటిలో విష సర్పాలు కాటు వేస్తాయని బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నామని గ్రామస్థులు అంటున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం పై దృష్టి సారించడం లేదని అంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా వారి వారి శాఖాపర పనుల్లో మునిగిపోవడం పరిపాటి అయ్యింది. శాఖాపర పనులే ముఖ్యం అయితే ప్రజా క్షేమం, మానవ ఆరోగ్యం కాపాడేది, చూసేది ఎవరు అని, పారి శుధ్యం లోపం వలన అనారోగ్యంతో బాటు చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఉల్లంపల్లి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సంకల్పానికి మారుపేరని, నిస్వార్థతకు గొప్ప నిర్వచనమని చెప్పారు. తనదైన శైలిలో నిర్వాహణ కొనసాగించి దేశ ప్రజల హృదయాలలో జరిగిన చెరగని ముద్ర వేసుకున్నటువంటి మహనీయుడనీ గుర్తు చేశారు. వారి జయంతిని పరిష్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూతినిస్తుందన్నారు. ఉపాధ్యాయుల ద్వారానే ఉత్తమమైన సమాజంఏర్పడుతుందన్నారు. విద్యార్థులు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలు వారి ద్వారానే సాధ్యమవుతుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ చదువు నేర్పిన గురువులను గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా సర్వేపల్లి మార్గదర్శకాలను పాటిస్తూ వారు బోధించినటువంటి విషయాలను అమలు పరచడంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. భారతదేశ అత్యున్నత పురస్కారమైనటువంటి భారతరత్న పొందినటువంటి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణానికి నిరంతరం శ్రమిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి చరిత్రలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోద్నా వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం, వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోది, కేంద్రమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

## దక్షిణ్, రాయ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై.. ప్రధాని మోది, కేంద్రమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై గురువారం బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రధాన నరేంద్ర మోది, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, బండి సంజయ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), సికింద్రాబాద్ నుండి రాయ్‌పూర్ వరకు (రాయ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్ల ఇకపై జమ్మికుంట ఆగనున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ బయలుదేరే రైళు రాత్రి 1.34 గంటలకు జమ్మికుంటలో ఆగుతుందని, హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ బయలుదేరే రైలు 11.39కి జమ్మికుంటలో ఆగుతుందని ఆయన తెలిపారు. సికింద్రాబాద్ నుండి రాయ్‌పూర్ వెళ్లే రాయ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగి రాయ్‌పూర్ బయలుదేరుతుందని, నేటి నుండి రైళ్లు జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండు రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రెండు రైలు బండ్లు జమ్మికుంటలో ఆగాలని పలుమార్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకురాగా, ఆయన రైల్వే అధికారులతో మాట్లాడి వాటిని జమ్మికుంటలో ఆగేందుకు మెప్పించి, ఒప్పించారని కృష్ణారెడ్డి అన్నారు. ప్రజల, రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ మంచి నిర్ణయం తీసుకుందని, ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించి, రైళ్ల నిలుపుదల కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు, జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజల సమస్యను పరిష్కరించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధాని నరేంద్రమోదికు బిజెపి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కంకణాల సురేందర్ రెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి, బచ్చు శివన్న, సహార శ్రీనివాస్, ఇల్లందకుంట, హుజూరాబాద్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, రావుల కుమార్, రామిడి ఆదిరెడ్డి, గొట్టెముక్కల సంపత్‌రావు, ఉడ్గుల మహేందర్‌లతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలో గురువారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యాయకులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి బోధకుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని, అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ ఎంతో పవిత్రమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాకులు సిహెచ్ భాస్కర్, కత్తెరశాల కల్పన, సుమలత, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన మహోత్సవం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలో గణేష్ నిమజ్జన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా భక్తులు గణేష్ విగ్రహాలను అలంకరించి, ఊరేగింపుగా తీసుకెళ్లి నీటి వనరులలో నిమజ్జనం చేశారు. గూడూరు గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. భజన భక్తి మండలి సభ్యులు, భక్తులు ప్రత్యేకంగా రూపొందించిన సంగీతం, నృత్యాలు, మంత్రోచ్ఛారణలతో అలంకరించిన వాహనాలలో గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఊరేగింపు తర్వాత గణేష్ విగ్రహాలను "గణపతి బప్పా మోరియా" అనే నినాదాల మధ్య చెరువులు, వాగులలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరిగిందని. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ లడ్డూలను భక్తులకు వేలం వేశారు. మహిళలు కోలాటం వంటి సంప్రదాయ నృత్యాలు చేస్తూ, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంస్కృతి, విశ్వాసం యొక్క శక్తివంతమైన ప్రదర్శన, భక్తులు గణేష్ దేవుని ఆశీస్సులను పొందడంతో పాటు, సమాజంతో కలిసి పండుగ స్ఫూర్తిని జరుపుకున్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉమ్మారెడ్డి, సునీత

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉమ్మారెడ్డి, సునీత లు ఎంపికయ్యారు. చల్లూరు ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఉమ్మారెడ్డి, సునీత లు అదే పాఠశాలలో విజయవంతంగా అమలు పరుస్తున్న లిటరరీ లాంతరు ప్రోగ్రామ్ యొక్క లోగోను ఉమ్మారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియం లో ఆవిష్కరించారు. ఒకే పాఠశాల నుండి ఇద్దరు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమారాచార్య, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.





# హుజూరాబాద్ వార్త

## రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటి ఫోరం డైరెక్టర్ గా తౌటం ఝాన్సీ రవీందర్ ఎన్నిక

*కమలాపూర్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల ఫోరం గురువారం హైదరాబాద్ లో సమావేశమై రాష్ట్ర వ్యవసాయ మార్కెట్లలోని సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి ప్రయత్నించింది. ఈ సమావేశంలో ఫోరం యొక్క కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్, చిలుక మధుసూదన్ రెడ్డి ని గౌరవ అధ్యక్షులుగా, నిజామాబాద్ మార్కెట్ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ని అధ్యక్షులుగా, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ ని రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల ఫోరం రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఫోరం ప్రధాన లక్ష్యం వ్యవసాయ మార్కెట్లలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వంతో చర్చలు జరపడం, రైతులకు ప్రయోజనం చేకూర్చే విధానాలను రూపొందించడం అని, ఈ కొత్త కమిటి రాష్ట్ర వ్యవసాయ మార్కెట్లలో మార్పును తీసుకువచ్చి, రైతులకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారు. ఫోరం యొక్క ఈ ప్రయత్నాలు రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నారు.



## నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే గణపతి నిమజ్జనం ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనంలో ఎక్కడ కూడా లైట్స్ లేవని, గుంతలు ఉన్న చోట చిప్స్ నింపాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల చెరువు, నాయిని చెరువు, ధర్మారం చెరువు, రామన్నపల్లి చెరువు, కొత్తపల్లి చెరువు ప్రాంతంలో లైట్స్ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాకతీయ హాస్టల్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ లాంటి ప్రాంతాలలో మినరల్ వాటర్ డ్రమ్ పై కొత్త క్లాత్ తో కప్పి గ్లాస్ నీరు ప్రజలకు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ నిమజ్జనంలో బాధ్యత లేకుండా పని చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, టిపిబివో దీపిక, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి**

**ఓదెల, ప్రభాతవార్త**



ఓదెల మండల బిజెపి అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ తీసి తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు 6 గ్యారంటీలు అమలు చేస్తామని ముక్తకంఠంగా చెప్పారు. తీరా చూస్తే పూర్తిగా అమలు చేయలేక పోయారు. రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి వారి ఆశలు అడియాశలు చేశారని రైతులకు రెండు లక్షల తోపాటు, రెండు లక్షల పైబడి ఉన్నటు వంటి ప్రతిరైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. కానీ ఇంత వరకు రైతులకు రుణమాఫీ కేవలం సగం మాత్రమే రుణమాఫీ చేశారని ఇంకా చాలా మందికి రుణమాఫీ కాలేదని వెంటనే రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని ఏసంగి సన్న వడ్లకి బోనస్ ఇస్తా ప్రతి మీటింగులో చెప్పారని కానీ మూడు నెలలు దాటిన సన్నపు వడ్లకు బోనస్ ఇవ్వలేదని వెంటనే రైతులకు బోనస్ ఇవ్వాలని ప్రతి కౌలు రైతుకు ఎకరానికి 7,500 చొప్పున, సంవత్సరానికి 15,000 ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారని కానీ ఈ ప్రభుత్వం అమలు చేసిన పాపాన పోలేదు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ప్రతి కౌలురైతుకు ఆర్థిక సహాయం చేయాలని అలాగే రైతు కూలీలకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద12,000 ఆర్థిక సహాయం చేయలేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తానన్న ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేకపోతుందని వెంటనే అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కునారపు రేణుకా దేవి, తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మేడుదుల రాజకుమార్, ఉపాధ్యాయులు రామినేని రాజేంద్ర ప్రసాద్, జీడుల రాజయ్య, పోలోజు శ్రీహరి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తం శ్రీనివాస్ రెడ్డి, కొండిల సాయి, బూత్ అధ్యక్షులు వంగరి చందు, రాంనేని సతీష్, గొర్రె సంతోష్, మేకల రవి, చింతం సత్యనారాయణ, చిదురు సాగర్, రామినేని శివ, బండి శ్రీనివాస్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి జిడికె కోల్‌మైన్‌కు ప్రథమ బహుమతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2023కి సంబంధించి ఓపెన్ కాస్ట్ మైన్స్ గ్రూప్ 3లో భాగంగా జీడికే కోల్ మైన్ ఓసిపి 5 పిట్ సేఫ్టీ కమిటీకి ప్రథమ బహుమతి లభించింది. అలాగే ఉత్తమ ఓబి రిమూవల్ కాంట్రాక్ట్ కింద జీడికే కోల్ మైన్‌లో గల పిసి పటేల్ కాంట్రాక్ట్ ఏజెన్సీకి ద్వితీయ బహుమతి వచ్చింది. గురువారం సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ బహుమతులను అందజేసి,గని అధికారులను, కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను అభినందించారు. అదేవిధంగా గని ఉద్యోగులందరికి కూల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, గని స్టాట్యూటరీ మేనేజర్ డి.రమేష్ బాబు, గని మేనేజర్ అనిల్ గబాలే, రక్షణాధికారి, సీఎంవోఏఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఏఐటియుసి ఆర్జీ 1 అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీనివాస్, ఆర్జీ 1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ మదన మహేష్, పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ తదితరులున్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కల్లెపెల్లి సంపత్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 2,50,000/ లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును గురువారం శివపల్లి లోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గణేషుని వద్ద హోమం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



యైటింక్లయిన్‌కాలనీ ఉమా మహేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గురువారం వైభవోపేతంగా హోమం నిర్వహించారు. అర్చకులు పవన్ శర్మ, లక్ష్మీనారాయణ తివారి ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ పూజా కార్యక్రమాలో హోమం నిర్వహించారు. ఈ హోమంలో దంపతులు శ్రీకాంత్ చారి సంకీర్తన, రజనీకాంత్ సౌజన్య, శ్రీనివాస్ సుప్రియ, నరహరి పద్మ, శ్రావణ్ శ్రావణి ప్రేమలత పాల్గొన్నారు. అదేవిధంగా భక్తులు ఇందిరా, రమా, భరణి, శాంత, లక్ష్మి, రమణమ్మ, రజిత, దమ్మాల శ్రీనివాస్, నీలారం సదానందం తదితరులున్నారు.

## గురువు పాత్ర చాలా కీలకం

**సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గురువు పాత్ర ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కీలకమైందని సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ ముప్పిడి రవీందర్ రెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 సెక్టార్ 2 సింగరేణి హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల అలంకరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అలాగే ప్రతి విద్యార్థి తన యొక్క గురువుల మాట తూచా తప్పకుండా వింటూ, అంకిత భావంలో కష్టపడి చదివి, మంచి అలవాట్లను ఏర్పాటు చేసుకొని, క్రమశిక్షణతో ముందుకుసాగాలని, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని కొరకు కష్టపడితే విజయం సొంతమవుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సంతోష్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వర్ణలత, కుమారస్వామి, శశికళ, శ్రీనివాసు, హేప్సిభా, శ్రీలత తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి అధికారుల బృందం తనిఖీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీలోని శివాలయం పక్కనున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ క్రీడామైదానంను సింగరేణి ఆర్జీ 1 అధికారుల బృందం గురువారం తనిఖీ చేసింది. గత నెల జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఇచ్చిన డిమాండ్ మేరకు ఈ తనిఖీ చేపట్టారు. క్రీడా మైదానంను చదును చేసి, అందులో ఉన్న చెత్తాచెదారం తొలగించి, క్రీడాకారులకు, వాకర్స్ కు ఉపయోగపడే విధం తగిన ఏర్పాట్లు చేసేందుకు బృందం క్రీడామైదానాన్ని పరిశీలించింది. త్వరలో వాకర్స్ కు, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎస్టేట్ సివిల్ అధికారి వసంత్ కుమార్, సీనియర్ పిఓ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముందస్తుగా కృష్ణవేణిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి వారు పూలమాలలు వేశారు. తదనంతరం ప్రతి తరగతికి వెళ్ళి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఏ విధంగా పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారని వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వర అని గురువు యొక్క మహోన్నతాన్ని గురించి తెలియజేశారు. ఏ విధంగానైతే రైతు మన ఆకలిని తీరుస్తాడో అదేవిధంగా ఒక ఉపాధ్యాయుడు మన జీవితాన్నే నిర్మిస్తాడని తెలిపారు. ప్రతి విద్యార్థి వారి గురువులను పాదాభివందనాలు చేసి వారి నుండి దీవెనలను తీసుకొని విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దసరా సెలవు తేదీ మార్పునకు విజ్ఞప్తి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణిలో దసరా సెలవు తేదీ మార్పు కోసం సంస్థ సిఅండ్ఎండి ఎన్. బలరాంకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగ ఒకే తేదీన రావడం వలన సింగరేణి ఉద్యోగులకు ఒక పెయిడ్ హాలిడే నష్టం జరుగుతోందని తెలిపారు. ఉద్యోగుల హక్కులను పరిరక్షించేందుకు దసరా పండుగకు మరొక అనుకూలమైన తేదీని ప్రత్యామ్నాయ సెలవుగా ప్రకటించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఉద్యోగుల సంక్షేమం, భావోద్వేగాలు, అలాగే పరిశ్రమలో అమలులో ఉన్న సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సింగరేణి యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సెయింట్ మదర్ తెరిసా లో మదర్ థెరిసా వర్ధంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మదర్ తెరిసా వర్ధంతి వేడుకలను ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను వేరువేరుగా ఘనంగా నిర్వహించారు ఈ మేరకు పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ మదర్ తెరిసా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించి మాట్లాడారు ఈ సందర్భంగా మదర్ తెరిసా సమాజానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులు కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బందిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## విద్యార్థుల అభివృద్ధే అతని లక్ష్యం

### -గురుబ్రహ్మ అవార్డు అందుకున్న చిప్ప వీరేశం

గంగాధర,ప్రభాత వార్త :



విద్యార్థుల సమగ్రాభివృద్ధి జీవిత ధ్యేయంగా ఎంచుకొని దాదాపు 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న సురభి కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ చిప్ప వీరేశం విశేష కృషి చేసినందుకు ఆయన సేవలకు గుర్తిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా గురుబ్రహ్మ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నరసయ్య ఉపాధ్యాయులు సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు...ఈ సందర్భంగా చిప్ప వీరేషం మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలంటే క్రమశిక్షణ తప్పనిసరి అని చదివే ప్రపంచంలోకెల్లా ఉత్తమమైన సంపదని ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ క్రమశిక్షణతో చదువుకున్న వ్యక్తి ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడు అని సూచించారు విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు సృజనాత్మక క్రీడ సాంస్కృత రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆశించారు,తల్లిదండ్రులు విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కోసం చేయూతనిస్తేనే నిజమైన విద్యాసాధ్ధకం అవుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వినాయక నగర్‌లో కుంకుమ పూజ, అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని 4వ వార్డు పరిధిలోని వినాయక నగర్ లో 39 వ గణేష్ నవరాత్రులను సందర్భంగామండపం వద్ద మహిళలు భక్తి, శ్రద్ధలతో కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం మంటప నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కుం కుమ పూజలో పాల్గొన్న మహి ళలకు చిరు కానుకగా ప్లేట్ లను అందించి పలువురిని సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ లు చేపూరి హేమ సత్యనారాయణ, బిజిలి అనిత మంటప నిర్వాహకులు మేరుగు ఓదెలు, ఆడెపు మహేందర్, ఇప్పనపెల్లి రాజేశం, గుర్రం ఆనంద రెడ్డి, అరుకాల లక్ష్మీ మ్నారాయణ, మామిడాల రాజు, కోమకుల శంకరయ్య, తడిగొప్పుల రాజు, అడిగోప్పుల రాములు, కొక్కుల మల్లేశం, మిట్టపెల్లి బుచ్చయ్య, దూస స్వామి కిరణ్, నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా గూట్ల మధు సూధన్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కళాశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులను నిర్వర్తిస్తున్న గూట్ల మధు సూధన్ ప్రభుత్వం ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్లో అవార్డును ప్రధానం చేశారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గూట్ల మధు మాట్లాడుతూ మరింత బాధ్యతను పెంచిందని అన్నారు ఈ సందర్భంగా ఆదర్శ ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో నేడు నిర్వహించనున్న వినాయక నిమర్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గ పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పశ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ నాయకులు ముద్దాం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ పురం రాజేశం సంబోధి సునీల్ కొనమల్ల రాజశేఖర్ నల్లల అఖిల్ నూనె చందు పలువురునాయకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలకు నవోదయ విద్యార్థుల ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:



ఈనెల 2 నుండి 3 వరకు నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజన్ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో రీజనల్ లెవెల్ కళా ఉత్సవ్ 2025 పోటీలకు పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ నుండి ఇద్దరు విద్యార్థులు గురునాథం వంశీ పదవ తరగతి. ఎం కార్తికేయ తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఇండిజెనియస్ టాయ్స్ మేకింగ్ పోటీలలో పాల్గొన్నారు. వీరు క్లస్టర్ లెవెల్ కళా ఉత్సవ్ పోటీలలో సెలెక్ట్ అయి జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు జిల్లాలో జరిగిన రీజినల్ కళా ఉత్సవ్ 2025 పోటీలలో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరుగు కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన గోక నాగేశ్వరరావు ఆర్ట్ టీచర్ ను ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె బ్రహ్మానంద రెడ్డి,ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు

## ఘనంగా గాన కోకిల 33 వ వార్షికోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరు పాక్షి గార్డె న్స్‌లో జరిగిన గాన కోకిల కళానికేతన్ 33వ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ ఎల్ రమణ గురువారం వారి 64వ జన్మదినం పురస్కరించుకొని గానకోకిల కళానికేతన్ వారు ఎమ్మెల్సీ గారితో కేక్ కట్ చేయించి, పుష్పగుచ్ఛం అందజేసి, శుభా కాంక్షలు తెలిపారు. తదుపరి వారి జన్మదినం పురస్కరించుకొని గానకోకిల కళానికేతన్ వారు రూపొందించిన గీతమును ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆవిష్క రించారు. అనంతరం గాయకులు గీతాన్ని పాడి వినిపించారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ గారితో పాటు మాజీ మంత్రి వర్యులు టి. జీవన్ రెడ్డి ,ప్రముఖ సినీ నటుడు మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి మరియు ప్రముఖ వ్యాపార వేత్త మంచాల కృష్ణ, కొండల్ రావు,పాక్స్ ఛైర్మన్ అయిల్నేని సాగర్ రావు, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### అసిస్టెంటు జనరల్ మేనేజర్ నర్సింహరెడ్డి

చందుర్తి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : .

కేడీసీసీ బ్యాంకు ద్వారాఅందజేస్తున్న బీమా సేవలనుఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంటు జనరల్ మేనేజర్ ఆర్.నర్సింహరెడ్డి కోరారు. చందుర్తి మండలం రామరావుపల్లె గ్రామానికి చెందిన గుడిసే రమేష్ అనేఖాతాదారుడు బ్యాంకు ద్వారా అందజేస్తున్నప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకం కిందరూ.436లతో బీమా సొమ్మును చెల్లించుకోగా, గసంవత్సరం నవంబర్ 20న వేములవాడ ఆర్బన్ పరిధిలోశాత్రాజుపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలోమృతి చెందాడు. కాగా మృతుని భార్య గౌతమికి రూ.2లక్షల డిపాజిటు చెక్కును గురువారం అందజేశారు..



అలాగే మరో బీమా ప్రధానమంత్రి సురక్ష యోజన పథకంకింద మరో రూ.2లక్షల డిపాజిటు చెక్కులను త్వరలోనేఅందజేస్తామని అసిస్టెంటు జనరల్ మేనేజర్ నర్సింహరెడ్డితెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి కేడీసీసీ బ్యాంకుబ్రాంచ్ మేనేజర్ జి.అజయ్ కుమార్, బ్యాంకు సిబ్బందిపాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కొనరావుపేట:

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన 32 మంది లబ్ధదారులకు 10 లక్షల 20 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు..పాఠశాల్లో,కళాశాలల్లో మోలిక సదుపాయాల కల్పనకు



కృషిపాఠశాల్లో,కళాశాలల్లో మోలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..కోనరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు 56 లక్షలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొనరావుపేట 19 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ,ఈ నిధులతో ఆయా కళాశాలల్లో, పాఠశాలలో బిల్డింగ్ మరమ్మతులకు, విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు,పారిశుద్ధ్యల అవసరాలకు వినియోగించుకోనరని అన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ వరలక్ష్మి మ్మ, ఎంపీడీఓ శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష,కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్ చందనగిరి గోపాల్, గొట్టే రుక్మిణి మార్కెట్ డైరెక్టర్ లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## కళాశాల పలు మరమ్మతులకు నిధులు విడుదల

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కళాశాల బిల్డింగ్ మరమ్మతులకు,విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు,పారిశుద్ధ్యల అవసరాలకు 18 లక్షల 47 వేలు రూపాయలు,కేజీబీవీ కి సమగ్ర శిక్ష నిధుల నుండి 8 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .నిధులు మంజూరకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

### -ఎస్ఐ బి శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని రుద్రంగి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని గణేష్ మండలి నిర్వాహకులు, యువకులతో ఎస్ఐ శ్రీనివాస్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ప్రశాంతగా నిర్వహించాలి. అసాంఘిక కార్యక్రమాలకు, మతపరమైన ఘర్షణలకు పాల్పడ వద్దని అన్నారు. మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా వినయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగరాజు, గణేష్ మండలి నిర్వాహకులు, నాయకులు,పోలీసు సిబ్బంది, యువకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలను జరుపుకున్నారు. గుడి చెరువులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో గణనాథులకు నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథులు గురువారం గంగమ్మ ఒడిలో కొలువు దీరారు. నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథుల ఊరేగింపును చూడటానికి పట్టణ ప్రజలు రోడ్లకు ఇరువైపులా బారులు తీరారు. వేములవాడ పట్టణంలో మొత్తం 200కి పైగా ఊరేగింపుగా వెళ్తున్న వినాయక విగ్రహాలను చూసి భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, ఇతర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉదయం నుంచే చిన్న చిన్న గణపతులను నిమజ్జనం చేశారు. భారీ వినాయకులు మాత్రం సాయంత్రం 7గంటల



తరువాత ఒక్కొక్కటిగా నిమజ్జనానికి బయలు దేరాయి. రాత్రి పది గంటల వరకు గల 50 శాతం నిమజ్జనం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. వేకువజాము వరకు నిమజ్జనం కొనసాగింది. ఎక్కడా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరగడంతో పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# యూరియ కోసం రోడ్డెక్కిన రైతులు

ప్రభాతవార్త కొనరావుపేట:



యూరియ కోసం రోడ్డుపై మరిమడ్ల రైతులు ధర్నా చేశారు.ఆరుగలం కష్టపడి వేసిన వరి పంటకు యూరియ వేద్దామని నెలల తరబడి ఎదిరి చుసిన యూరియ దొరకడం లేదని వేసిన పంట వేసిన మాదిరిగానే ఉందని, యూరియ వేస్తేనే పైరు వేపుగా వస్తదని రైతులు, యూరియ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో రైతులు రోడ్డెక్కి ధర్నా చేశారు. యూరియ కావాలని రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి రావడం బాధాకరం అని,కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప రైతుల కోసం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందారు.అనంతరం మండలం వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ మరిమడ్ల కు చేరుకుని రైతులకు యూరియ వచ్చేలా చూస్తామని ఎంత అవసరం ఉన్నదో తెలుసుకుని రైతులకు నచ్చజెప్పాడు.ఈ ధర్నాలో మాజీ సర్పంచ్ మట్ల అశోక్,లక్కం భాస్కర్,నారాయణ రమేష్,రాజు, శ్రీనివాస్,వేణు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళాశాల కేజీబీవీ మరమ్మతులకు నిధులు మంజూరు

చందుర్తి-ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కేజీబీవీ భవనాల మరమ్మతు కోసం నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. కళాశాల భవన మరమ్మతులకు,విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు,పారిశుధ్యాల అవసరాలకు 18 లక్షల 47 వేలు రూపాయలు,కేజీబీవీ కి సమగ్ర శిక్ష నిధుల నుండి 58 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు మంజూరకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

చందుర్తి-ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం భాగంగా ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, గుండబోయిన శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, మహేష్, బనాజీ, ఈగ శ్రీనివాస్, మంద శ్రీనివాస్, కార్తీక్, సాగర్, అశోక్ పాల్గొన్నారు.



## వీర జవానుపై అభిమానంతో గోడపై చిత్ర పటం

ప్రభాతవార్త కొనరావుపేట:

అమర వీర జవాన్ పై అభిమానంతో గోడపై చిత్ర పటం వేయించిన వీర అభిమాని,దేశ భక్తుడు బానోత్ నరేష్ నాయక్.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల భూక్యా రెడ్డి తండా గ్రామ నివాసి రాష్ట్ర లంబాడిలా ఐక్యవేదిక ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ గ్రామంలో, మండలంలో జిల్లాలో సాంఘిక సమస్యలపై స్పందిస్తు, తన వంతు సమాజంలో బడుగు బలహీన వర్గాలకు సహాయపడాలని నిత్యం తపించే వ్యవక్తిత్వం ఉన్న నరేష్ నాయక్ దేశ భక్తి ఎక్కువే ,ఇటీవల పుల్వామా, ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న మురళీ నాయక్ దేశం కోసం వీర మరణం పొందాడు. వీర జవాన్ పై అభిమానంతో నరేష్ నాయక్ నిమ్మపల్లి గ్రామంలో కొమరం భీమ్ చౌరస్తా వద్ద గోడపై వీర జవాన్ మురళీ నాయక్ చిత్ర పటం వేయించి అభిమానం చాటుకున్నాడు.ఈ దృశ్యం చూపరులకు దేశభక్తిని పెంచే విధంగా, దేశం కోసం ప్రాణాలను సహితం లెక్క చేయకుండా సరిహద్దుల్లో పోరాడే జవాన్ లపై గౌరవం, అభిమానం పెంచే విదంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు.



## గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



గణేష్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పోలీసులు ప్రకటిం చారు. ప్రజలు, వాహనదారులు ఈ మళ్లింపు లకు సహకరించి పాటించాల్సిందిగా కోరారు.

**మానకొండూరు చెరువులో నిమజ్జనం చేసేవారికి సూచనలు:**

హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు మానకొండూర్ పల్లె బస్టాండ్ వద్ద నుంచి ముంజంపల్లి, పోరండ్ల వైపు మళ్లిస్తారు. ఆ తర్వాత తిమ్మాపూర్ వద్ద రాజీవ్ రహదారి రోడ్డుకు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లవచ్చు. నిమజ్జనం తర్వాత తిరిగి వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో అంటే ముంజంపల్లి, పోరండ్ల మీదుగా తిమ్మాపూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లాలి. కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి మళ్లింపులు ఉండవు. అవి యథావిధిగా తమ మార్గంలో ప్రయాణించవచ్చు.

**కొత్తపల్లి మళ్లింపులు:**

జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలను వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద మల్యాపూర్, చింతకుంట, పద్మనగర్ ఎక్స్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం మీదుగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుంచి కరీంనగర్ పట్టణానికి మళ్లిస్తారు. .. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలకు అవసరమైనప్పుడు రేకుర్తి జంక్షన్ వద్ద యూనివర్సిటీ ఎక్స్ రోడ్డు, మల్యాపూర్ వైపు మళ్లించి, వెలిచల ఎక్స్ రోడ్డు వద్ద జగిత్యాల రోడ్డుకు చేరుకుంటారు. నిమజ్జనం పాయింట్ల వద్ద: చింతకుంట మరియు కొత్తపల్లి నిమజ్జనం తర్వాత, ఈ పాయింట్ల వద్దకు వచ్చిన వాహనాలు ఖిఖీ టర్న్ తీసుకుని అదే మార్గంలో కరీంనగర్‌కు తిరిగి వెళ్లాలి. సెప్టెంబర్ 05, 2025 నుంచి సెప్టెంబర్ 06, 2025 తేదీ వరకు గ్రానైట్ మరియు ఇతర భారీ సరుకు రవాణా వాహనాలను అనుమతించరు. ఈ నిబంధనలను తప్పక పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మంథని వార్త

## గణేష్ మండపాల్లో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**మంథని రూరల్, ప్రభాతవార్త:**



మంథని మండలం పుట్టపాక, నగరంపల్లి గ్రామాల్లోని పలు వీధుల్లో గణేష్ మండపాల్లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టపాక లోని ఎస్సీ కాలనీ, నగరంపల్లిలోని గణేష్ మండపాల్లో పూజలు నిర్వహించారు. అలాగే పుట్టపాకలో కటికనపల్లి రవీందర్ డబ్బులతో ఏర్పాటు గణనాథున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలంతా సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయకుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల శ్రావణ్, పోరెడ్డి తిరుపతిరెడ్డి, శీలం ప్రభాకర్, బిరుదు రమేష్, సవాయి గణేష్, చాట్లపల్లి రాజయ్య, ఆకుల సురేష్, కన్నూరిసుదర్శన్, పోచయ్య, తిరుపతి, వెంకటస్వామి, సంతోష్, మంథని వినోద్, గద్దల రాజయ్య, స్వామి, సదానందం రవి, మంథని పోచం, బూడిద రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన భరత్ రెడ్డి కి ఘన సన్మానం

**మంథని ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మంథని పట్టణానికి చెందిన గీట్ల భరత్ రెడ్డిని గురువారం సాయంత్రం గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భరత్ రెడ్డి మంథని పట్టణంలో ని యువతరానికి చేస్తున్న విద్యారంగంలో సేవలను కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని సేవలు అందించాలని వారు కోరారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన భరత్ రెడ్డి మాట్లాడుతూ తాను మంథని పట్టణ ప్రజల ఆశీస్సులతో ఆ భగవంతుని కృపతో ఈ స్థాయికి వచ్చానని భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని సేవలు అందించే విధంగా తాను సహకరి అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వికే రవి, సభ్యులు కొమురోజు శ్రీనివాస్ ,కజ్జం శంకర్, మంథని రవి కిరణ్, పెండం రమేష్, రాపర్తి సంతోష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలి

**తహసిల్దార్‌ధీరజ్‌కుమార్, ఎస్సై రమేష్**

**ఓదెల, ప్రభాతవార్త:**



గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, మతసామరస్యంతో శాంతియుత వాతావరణంలో జరపాలని తహసీల్దార్ ధీరజ్‌కుమార్, ఎస్సై దీకొండ రమేష్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు పాటించి నిమజ్జనం అయ్యేదాకా పోలీసులకు సహకరించాలని వెలుతురులోనే ముగించాలని, ఊరేగింపులో పిల్లలు, మహిళల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని డీజేలు, బాణాసంచా నిషేధమని స్పష్టం చేస్తూ, ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటిలో ఈత రానివారు దిగరాదని డ్రైవర్లకు లైసెన్సు ఉండాలని మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని సూచించారు. శాంతిభద్రతల కోసం ప్రజలందరూ పోలీసులకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## 21 రకాల హారతులతో వినాయకునికి నివేదన

**భక్తులను ఆకట్టుకున్న హారతుల కార్యక్రమం**


**మంథని ,ప్రభాతవార్త:**



వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు గాంధీ చౌక్ గణేష్ సమితి వద్ద నెలకొల్పిన వినాయకుని వద్ద మహిళలు 21 రకాల హారతు లతో గణనాథునికి నివేదించారు. ఉత్సవ సమితి సభ్యురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 21 రకాల హారతులలో, బంగారు, వెండి, ముత్యాలు, పగడాలు, మాణిక్యాలు తదితర హారతులతో వినాయకునికి నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సాయి సుదీక్షకు 44వ నెల చెక్ అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ పరిధి లోని పాత 41వ డివిజన్ గాంధీ నగర్ కు చెందిన గద్దల అనిల్ కుమార్ కుమార్తె గద్దల సాయి సుదీక్ష కోసం గురువారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2వేల రూపాయల చెక్కును సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అందజేశారు. సాయి సుదీక్ష హైద్రాబాద్ లో ఎంబిబిఎస్ చదువుతుంది. గత 43నెలలుగా ప్రతినెల మొదటివారంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులం దరి సహకారంతో ఎంబిబిఎస్ చదువుతున్న సాయి సుదీక్ష కు 2000 రూపాయలు ప్యాకెట్‌మనీ అందజేయడం జరుగుతుందని మల్లేష్ తెలిపారు.

## ఈ నెల 9 జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కరీంనగర్‌లోని మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 9న సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూం నెంబర్ 225లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ వింగ్, సేల్స్ వింగ్ ప్రొడక్షన్ వింగ్, క్వాలిటీ కంట్రోల్ వింగ్‌లో పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, జీఎన్ఎం, బీటెక్, ఎంబీఏ, ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 44 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 9న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో కలెక్టరేట్‌కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9493472412, 8985336947, 8121262441లను సంప్రదించాలని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



స్థానిక ఎన్నికల్లో మంథని యువతకు అవకాశం ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ కోరారు. సమస్యలను పరిష్కరించే నాయకులు కరువయ్యారని అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్లకే పరిమితమయ్యాయని స్థానిక ఎన్నికల్లో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గురువారం మంథనిలో ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని మండల పరిధిలో యువతి యువకులు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని యువత భవిష్యత్తును విస్మరించాయని అన్నారు. నడి రోడ్లపై పశువులు సంచరించిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని మంథని అభివృద్ధి అంటే అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడమేనా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు భాస్కర్, రమేష్, మహేష్ ఉపాధ్యక్షులు సాయి,ఒదెలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు..మానకొండూరుకు రానున్న మందకృష్ణ మాదిగ

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు మండల కేంద్రంలో కేసర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శుక్రవారం రానున్నట్లు మండల ఇన్చార్జి కనకం అంజిబాబు బుధవారం తెలిపారు. నియోజకవర్గంలోని పెన్షన్ దారులు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొనాలని అంజిబాబు పిలుపునిచ్చారు.

# వినాయకుని మండపాల వద్ద భజన కీర్తనలు, హోరెత్తిన భక్తులు

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని అంబారిపేట గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద, అశేష భక్తజనం మధ్య కనివిని ఎరుగని రీతిలో వినాయకుడు పూజలందుకుంటున్నాడు, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తీరొక్క, నైవేద్యాలతో ప్రత్యేకమైన సందడి చేస్తూ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు, గణేశునికి ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్ళ నైవేద్యం పెడుతూ, పూజలో భాగంగా వినాయకుడికి గంధం,కుంకుమ, పూలు ,దుర్గని గడ్డితో, అలంకరిస్తారు ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించడం ద్వారా వినాయకుని ఆశీస్సులు పొందుతారని భక్తుల నమ్మకం, అలాగే మండపం వద్ద ఏర్పాటుచేసిన భక్తి పాటలు భజన కీర్తనలు కార్యక్రమం భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకుంది, ఈ కార్యక్రమానికి భక్తులు అధికంగా తరలివచ్చి భజన కీర్తన



కార్యక్రమంలో పాల్గొనడం విశేషం,కాగా గణేశుని మండపాల వద్ద, భక్తి పాటలు భజన కీర్తన లు ఏర్పాటు చేసిన నిర్వాహకుల్ని భక్తులు అభినందిస్తున్నారు,

# తప్పని యూరియా తిప్పలు.. రోడ్డెక్కిన అన్నదాతలు

### జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై రాస్తారోకో


గొల్లపల్లి, ప్రభాతవార్త :

రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు ఉదయం 6 గంటల నుండి రాత్రి వరకు ఉన్న యూరియా బస్తాలు దొరకడం లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు .గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద ఉదయం నుండి పాసుపుస్తకాలు,ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన అధికారెలవరు రాకపోవటంతో రైతులు స్వచ్ఛందంగా జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.గొల్లపల్లి మండల కేంద్రంలో సొసైటీ లో యూరియా విక్రయిస్తుండగా పెద్ద రైతులకు బస్తాలకు బస్తాలు తీసుకుపోతున్నారని చిన్న రైతులకు ఒకటి రెండు బస్తాలు కావాలంటే రోజుల తరబడి వస్తున్నా దొరకటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలం లోని చుట్టూ పక్కల గ్రామాల రైతులు ప్రతి రోజు తెల్లవారు జామునుండే బారీ సంఖ్యలో పాసుపుస్తకాలు,ఆధార్ కార్డు జిరాక్స్ లు క్యూ లో పెడుతున్నా దొరకటం లేదని వాపోతున్నారు.రైతులకు సరిపడా యూరియాను దిగుమతి చేసుకోవడం జరిగిందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం చెపుతుందని క్షేత్రస్థాయిలో రైతులు యూరియా లేక తిప్పలు తప్పటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా బస్తాలు ఇవ్వకపోయినా వేలి ముద్రలు పెట్టించుకున్నారని రైతులు ఏ వో కు తెలిపారు యిరియా ఇవ్వకుండా వెలి ముద్రలు ఎలా తీసుకున్నారని ఫాక్స్ సిబ్బందిపై ఏ వో బోట్ల కరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు .రైతుల తో మాట్లాడారు.ఇండెంట్ పెట్టామని వచ్చాక అందరికీ పంపిణీ చేస్తామని తెలుపటంతో రైతులు ధర్నా విరమించారు.రైతులకు బిజెపి మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్,బి ఆర్ ఎస్ నాయకులు ఆవారి చందు రైతులకు మద్దతు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత వల్లే యూరియా కొరత ఏర్పడిందన్నారు.రైతులందరికీసరిపడేలా యూరియా అందించాల న్నారు. రైతులు స్వచ్ఛందంగా ధర్నా లో పాల్గొన్నారు



నాకు ఎకరంనర పొలం ఉంది. రెండు బస్తాలకోసం మూడు రోజులుగా వస్తున్నా ఉదయం నుండి సాయంత్రం వరకు ఉన్నా బస్తాలు లభించలేదు వేలి ముద్రలు తీసుకున్నారురైతు

**-రైతు దేశరాజు రాజమోళి, వెనుగుమట**



ఆరు రోజులుగా నేను యూరియా కోసం వస్తున్నాను నాకు పది బస్తాలు అవసరం ఉన్నా ప్రస్తుతానికి రెండు ఇచ్చిన సరూపెట్టుకుంటాను అని చెప్పినా ఇవ్వటం లేదు

**-రైతు రెడ్ల రాజమలు**

రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తాము ఇండెంట్ పెట్టటం జరిగింది అందరికీ అందించే ఏర్పాటు చేస్తాము

**-ఏవో బోట్ల కరుణ**

# వైద్య సహాయం కోసం ఎదురుచూపులు

### -పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని అంబారి పేట గ్రామానికి చెందిన ఆరెల్లి అంజయ్య(48) కు మెరుగైన వైద్య సహాయం కోసం దాతల సహకారం కోసం కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు, అంబారి పేటకు చెందిన అంజయ్యకు హృదయ, ఊపిరితిత్తులు, కిడ్ని సంబంధిత వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ లోని ఓ ప్రైవేటు మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ, అంజయ్య చికిత్స వైద్యులు సుమారుగా 6 లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబం ఏం చేయాలో పాలుపోని పరిస్థితి,మెరుగైన వైద్యం అందించడం కోసం దాతలు సహకారం అందించాలని కుటుంబ సభ్యులు అభ్యర్థి స్తున్నారు.సహాయం చేసే దాతలు ఈ ఫోన్ పే నెంబర్ 91219 04471ను సంప్రదించాలని కోరారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 11న ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:

ఈనెల 11న మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. క్రీడా పోటీల గూర్చి ఆయా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 11న 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు, 12వ తేదీన 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు, 15వ తేదీన అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పి ఈ టి లు రమేష్, కళ్యాణ్, నవీన్, నవత, దేవిక తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రామ్ బద్రునిపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు గణేశునికి పూజలు నిర్వ హించి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర పద్మ, నెత్తట్ల కవిత, ఎద్దు లావణ్య, బొజ్జ లాస్య, మందాటి రేణుక, నెత్తట్ల లక్షి మ్రి, గంగా, రేనా,బొజ్జ లావణ్య, గుర్రం సు నీత,రాజవ్వ, వర్ష, జమున ,జల, శిరీష తదితరు లు కుంకుమ పూజలో పాల్గొన్నారు.

# శాఖంబరి అలంకరణ లో గణనాథుడు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల వ్యాప్తంగా గణనాథుని పూజలు గణేష్ మండపాలలో ఘనంగా నిర్వహి స్తున్నారు.మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో 108 రకాలతో తయారు చేసిన భోగాలు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి, దీపారాధన చేశారు. వైశ్య భవన్‌లో గణనాథుడిని కూరగా యలతో అలంకరించారు.ముదిరాజ్ సంఘ భవనంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. మండలంలోని శ్రీరాములపల్లి పద్మశాలి సంఘ భవనంలో గణనాథుడికి పూలంగి సేవ, దీపారాధన చేశారు.అగ్గిమల్ల మల్లికార్జున యాదవ సంఘం లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి గురువారం రోజున నిమర్జన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మహిళలు, భక్తులు,గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నాయకులు

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని చర్లపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హనుమాన్ ఆలయం తో పాటు పలు కాలనీల్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలోనీ గణనాథుని గురువారం రోజున బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ముురాంబాబు, మండల పార్టీ అధ్య క్షులు రావు హనుమంతరావు, ఉపాధ్యక్షులు గొపినవేని గంగచలం, దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు,వారికి కమిటి సభ్యులు నిర్వాహకులు ,శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం తీర్థప్రసాదాలు అంద జేశారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి కార్మిక శాఖ అద్యక్షుడు సిగిరి ఆనంద్,చర్లపల్లి గ్రామశాఖ అద్యక్షులు జెల్ల శ్రీనివాస్,అగండ్ల తిరుపతి, దండిగం రవి,బండి రవి,ఉప్పులేటి నగేష్,మ్యాకల తిరుపతి, రచమల్ల రవి, అలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ నంచర్లలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంటాల అంజయ్య, నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలో ని రాజారాం పల్లి గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గురువారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిని రవీందర్, నాగుల రాజశేఖర్ గౌడ్, యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, నంది రెడ్డి, సంతోష్, సాయిరాం,మనోహర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,రామకృష్ణ, కిరణ్ కుమార్, నరేష్, రవి, మనీ,మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



◆కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

◆మానకొండూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మానకొండూర్,ప్రభాతవార్త:

గణేష్ నిమజ్జనోత్సవాల ను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం మానకొండూర్ చెరువులో నిర్వహించే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మాజీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్ఫూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.దేశవ్యాప్తంగా, ఇతర దేశాల్లోనూ హిందువులంతా శక్తివంతమైన పండుగ భావించే గణేశ్ ఉత్సవాలను ఘనంగా, భక్తియుత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. చిన్న పిల్లలు కూడా వాళ్ల బస్తీల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చాలా మంది దీక్షలు తీసుకుంటున్నారు. స్వామి వారికి పూజ చేస్తూ పది మందిని పూజల్లో పాల్గొనేలా చేస్తే మంచి జరుగుతుందనే నమ్మకం అందరిలో ఉంది. ఆనాడు బ్రిటీష్ వాళ్లను పారద్రోలేందుకు హిందువులను ఐక్యంగా ఉంచేందుకు బాలగంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కొందరు పండుగల పట్ల సమాజంలో తప్పుడు ఆలోచనలు కలిగించడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి దేశభక్తితో ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు. కరీంనగర్ లో గత పదేళ్లుగా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి కూడా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవంలో పాల్గొనాలి. పోలీసులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గణేష్ నిమజ్జనం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను అధికారులు చేపట్టినట్లు తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్టమైన చర్యలు తీసుకోండి

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో అధ్యాత్మిక భావాలు హెచ్చుగా ఉన్న ప్రాంతమని, గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగే వినాయక నిమజ్జనోత్సవానికి పోలీస్ యంత్రాంగంతో పాటు అన్ని శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్ అలం అన్నారు. గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి గౌస్ అలం, ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, స్థానిక పోలీస్ అధికారులను, ఇంజనీరింగ్, పలు శాఖల అధికారులను వెంట బెట్టుకుని ప్రతియేట నిమజ్జనం జరిగే నాయిని చెరువు నిమజ్జన ప్రదేశాలను అక్కడికి వెళ్లి పోలీస్ కమీషనర్ గౌస్ అలం, అధికారులు నిశితంగా పరిశీలించారు. తీసుకువల్సిన జాగ్రత్తలు పాటించవల్సిన నియమాలపై సిపి అధికారులకు నిక్కచ్చితంగా అమలు చేయాలని ఎలాంటి ఊహించరాని సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వినాయక నిమజ్జనం చేసే ప్రదేశాలు నాయిని చెరువు, గుండ్ల చెరువు, ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి చెరువులలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం చేసే చోట్ల నిమజ్జనానికి ఉపయోగపడే జెసిబిలు, క్రేన్‌లు, బ్లేడ్ ట్రాక్టర్లు అవసరమగు చోట ఏర్పాట్లు చేసుకోవాలని సిపి గౌస్ అలం అధికారులకు సూచించారు. ఈత వచ్చి అనుభవం ఉన్న వారిని మాత్రమే అవసరమేరకు



అనుమితించాలన్నారు. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎసిపి శ్రీనివాస్‌జీలు గతంలో నిమజ్జనోత్సవానికి చేసిన ఏర్పాట్లను తీసుకున్న చర్యలను పోలీస్ కమీషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా గౌస్ అలం మాట్లడుతూ ఉత్సవ కమిటీలు నిమజ్జనోత్సవానికి జర అనుకున్న సమయానికంటే రెండు గంటల ముందే వాహనాలలో విగ్రహాలను ఎక్కించుకుని వరుస క్రమంలో సూర్యస్తమయం కాకముందే నిమజ్జన ప్రాంతాలకు చేరుకోవాలని ఆయన కమిటీలకు విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో 286 విగ్రహాలు, హుజురాబాద్ పట్టణంతో పాటు గ్రామాలలో 200పై చిలుకు, కమలాపూర్ మండల పరిధిలో 206 పై చిలుకు, వీణవంక మండల పరిధిలో 172, ఇల్లందకుంట మండల పరిధిలో 107 వినాయక మంటపాలను ఏర్పాటు చేసి నవరాత్రులు భక్తిశ్రద్ధతలతో ప్రశాంత వాతవారణంలో పూజలు చేసుకున్న ప్రజలు నిమజ్జనం అదే ప్రశాంత వాతవారణంలో సూర్యస్తమయానికి ముందే చేసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, రూరల్ సిఐ లక్ష్మినారయణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, నాగరాజులతో పాటు విద్యుత్ శాఖ ఏఈలు, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో పేదలకు ప్రాధాన్యత

## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అత్యంత నిరుపేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత అందిస్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని లోత్తునూరు గ్రామంలో గురువారం రోజున 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవర్గాల కోసం చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అర్హుల అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నిబంధనల ప్రకారం నిర్మాణం చేసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణం జరిగే కొద్దీ వెంట వెంటనే అధికారులకు తెలపాలని నిర్మాణ దశలను ఆన్లైన్లో అప్డేట్ చేయడం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు త్వరగా చెల్లించటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వడమే కాకుండా సిమెంట్ స్టీల్ ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం కోసం ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే బిఆర్ ఎస్ బిజెపి పార్టీలు ప్రభుత్వంపై బురద గళ్ళ ప్రయత్నం చేస్తున్నాయని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ ఆస్తి తగాదాలోని చిక్కుకొని పోయిందని ఎద్దేవా చేశారు.తాహసిల్దార్ ఎండి మజీద్, ఎంపీడీవో సామరాంరెడ్డి,ఎంపీవో సురేష్ రెడ్డి,ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ గుంటూకుల నర్సయ్య, యువత అధ్యక్షులు పురంశెట్టి గౌతం,నాయకులు ఆకుల సుమన్ గౌడ్, ఒరగంటి జాన్,గోనె ఆశయ్య,రామాగౌడ్,అవునురి శ్రీధర్,దొరిశెట్టి వెంకన్న ,రాజారావు, నేరెళ్ల మహేష్,లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతులు ఆందోళనకు గురి కావద్దు

◆యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులను కలిసిన ఎమ్మెల్యే



గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండలం కురిక్యాల సహకార సంఘం వద్ద యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కారు దిగి రైతులతో మమేకమై మాట్లాడిన , యూరియా సరఫరాలో ఆలస్యం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని రైతులు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రైతులు కష్టాలు పడకుండా సరిపడా యూరియాను సరఫరా చేస్తాంఅని నియోజకవర్గంలో ఎక్కడా కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని హామీ ఇచ్చారు. సహకార సంఘం నిర్వాహకులతో సమావేశమై, సొసైటీకి వచ్చిన యూరియా స్టాక్, రైతులకు పంపిణీ విధానం గురించి సమీక్షించారు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ఒక్కరైనా రైతు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలోఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

## -కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జె కే5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు.ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై చైర్మన్ ,ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం.



## కొనసాగుతున్న ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం రెండవ రోజు ఎస్జిఎఫ్ మండల స్థాయి కబడ్డీ పోటీలు



ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన అండర్ – 14 , అండర్ – 17 విభాగాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడలకు విజేతలను ఎంపిక చేశారు. అండర్ – 14, అండర్ – 17 గర్ల్స్ టీఉబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానం, ఎంజెపి బాలికల పాఠశాల ద్వితీయ స్థానం, అండర్ – 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్పీఎస్ఎస్ చెల్పూర్, జెడ్పిహెచ్ఎస్ బోర్నపల్లి ద్వితీయ స్థానం పొందింది. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్స్ పనులు ప్రారంభం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో రెండు ప్రధాన



కూడళ్ల వద్ద హైమాక్స్ లైట్స్ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అడిగిన వెంటనే లైట్స్ మంజూరు చూపించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బొలవేనా శంకర్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, ఉమ్మడి రవీంద్ర చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బాయ్స్ టీంకు వైస్ కెప్టెన్ గా ఎల్ఎఫ్ఎఫ్ స్కూల్ విద్యార్థి ఎంపిక

*కోరుట్ల, ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా క్రికెట్ అకాడమి వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్




పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి దుంపేట మనివర్ధన్ (10 వ తరగతి ) అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఇండియన్ బాయ్స్ టీం కు వైస్ కెప్టెన్ గా ఎన్నిక కావడం జరిగగింది. వైస్ కెప్టెన్ గా ఎన్నికైన మనివర్ధన్ ను పాఠశాల వ్యవస్థాపకులు తుమ్మన పల్లి సత్యనారాయణ, కర స్పాండెంట్ తుమ్మన పల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నవజ్యోతి హైస్కూల్‌లో ఆనందంగా ఓనమ్ వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త :*

నవజ్యోతి హైస్కూల్‌లో ఓణం వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం అందంగా ..పూకళం (పూల రంగవల్లి)..తో అలంకరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, కేరళ సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించారు.వేడుకల ప్రత్యేక ఆకర్షణగా ఓణం సంధ్య(సామూహిక భోజనం) నిర్వహించబడగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అందరూ ఒకే వరుసలో కూర్చొని సంప్రదాయ విందును ఆస్వాదించారు. సమానత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఈ సామూహిక భోజనం అందరినీ ఆకట్టుకుంది.కేరళలో ప్రతి వర్గాల ప్రజలు కుల మత బేధాలు లేకుండా కలిసి జరుపుకునే సార్వత్రిక పండుగగానూ ఓణం గుర్తింపు పొందిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సుకుమారాన్ మాట్లాడుతూ సంస్కృతులను కాపాడుకుంటూ ఐక్యతను పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సూచించారు.




## గడి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమం ప్రాథమిక పాఠశాల (యస్ ఆర్ యస్ పి) గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు విద్యార్థులే ఉపాధ్యాయులు గా వ్యవహరించి స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులచే మట్టి గణపతి తయారు చేసి వారిచే ప్రతి రోజూ పూజలు అందుకున్నారు. అనంతరం పుల్ వాగ్ లో నిమజ్జనం చేశారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు..!!

### నర్మాల గురుకుల పాఠశాల ఆవరణలో పరిశుభ్ర పనులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక



సంక్షేమ గురుకుల పాఠశాల పాఠశాల ఆవరణలో గురువారము పరిశుభ్ర పనులు నిర్వహించారు. గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణలోని చెట్లు పొదలను తొలగించి పరిసరాలను ట్రాక్టర్ బ్లేడ్ ద్వారా పరిశుభ్రం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సృజన తోపాటు సిబ్బంది దగ్గరుండి పనులు చేయించారు.

## వెలమ పోకడలు తగ్గించుకోవాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావు తమ వెలమ పోకడలు తగ్గించుకోవాలని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను ఫ్లెక్సీలో పెట్టకుండా దళిత జాతి మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదన్నారు.పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.గత పది సంవత్సరాలనుంచి పార్టీని బ్రతికిస్తూ,నీలాంటి వెలమ దొర పోకడలను మట్టి కరిపించి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యునిగా గెలిచిన చరిత్ర మా నాయకుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మీకు కూడా పార్టీలో టికెట్ అధిష్ఠానం తో ఇప్పించి మీ వెనకాల ఉండి మీకోసం ఆహర్నిశలు కష్టపడ్డ వ్యక్తికి ఇలా చేయడం తగదని,మర్యాదగా మా ప్రజానాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణకి క్షమాపణ చెప్పకపోతే ఇంటిని ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.



## బాలుర సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహంలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలలోని బాలురకు డాక్టర్ చందన వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్తలు స్వప్న, సరిత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

రెవిన్యూ అదనపు కలెక్టరు జి.వీరా రెడ్డి,

*భువనగిరి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధన లోబడి వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మెరుగైన సేవలు అందించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా పౌరసరఫరాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే ఛార్జీలు తీసుకోవాలని, అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని సూచించారు. గ్యాస్ సిలిండర్లను బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు కాకుండా, ఇతరులకు డెలివరీ చేయకూడదని తెలిపినారు.రాబోవు పర్వదినాలలో గ్యాస్ సిలిండర్లు సరిపోయేవిధంగాఉంచుకోవలసినదిగా సూచించారు. హోటల్లు , ఇతర వ్యాపార కేంద్రాలలో కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్లు డెలివరీ చేయకూడదన్నారు. ఎవరైనా గ్యాస్ ఏజెన్సీ నిరా వ్యాహకులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించినయెడల క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లావ్యవసాయ అధికారి

*మోత్కూర్ సెప్టెంబర్ 4 ప్రభాత వార్త*



మోత్కూర్ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పి వెంకటరమణ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించిన ఐదు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పర్యవేక్షి ంచారు. అనంతరం దత్తప్ప గూడెం గ్రామంలోని బొడ్డు గణేష్ రైతు వ్యవసాయ క్షేత్రంలో డిజిటల్ క్రాఫ్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. పాలడుగు గ్రామంలోని పొలగం వెంకట్రెడ్డి కురుక్షేత్రంలో నానో యూరియా పై డెమోను డ్రోన్ ద్వారా చేసి రైతులకు యూరియాకు బదులుగా నానో యూరియాను వినియోగించవలసిందిగా రైతులకు సూచించారు. పంటలు వేసిన రైతులందరూ పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం అశోక్ కుమార్, ఆర్ శివ ప్రసాద్, రైతులు ఉపేష్,ఎం రాజిరెడ్డి,బొడ్డు అవిలయ్య, ఉప్పలయ్య,హనుమయ్య సైదులు, తదితరులు పాల్గొన్నారు

## గణనాధుల నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*

గణనాధుల నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్. సుధీర్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పెద్ద చెరువు వద్ద గణేష్ ల నిమజ్జనాల కోసం ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఎలాంటి అంతరాయాలు లేకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ప్రజలు నిమజ్జన సమయంలో విద్యుత్ అధికారుల, సిబ్బంది సలహాలను తీసుకోవాలని సూచించారు. నరసింహ్మా, వి.

# వినాయక పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో వినాయక పూజలో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని అధ్యక్షులు కట్కం సత్తయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వైశ్య సంఘము నాయకులు రాజురి వాసుదేవరాయలు, పుల్లూరి అరుణకుమార్, గూడెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

*మోత్కూర్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

రక్తదానం చేయడం యువకులు సామాజిక బాధ్యతగా భావించాలని రెడ్



క్రాస్ సొసైటీజిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీ ్మనరసింహారెడ్డి అన్నారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక జీవితాన్ని కాపాడిన వారమవుతామని రక్తం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువకులు రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని విరివిగా రక్తదాన చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో 33 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి టి గోపాల్ రెడ్డి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి జిల్లా మాజీ అధ్యక్షులు మిర్యాల దామోదర్ జిల్లా కార్యదర్శి దడిపల్లి వెంకన్న కొణతం శ్రీనివాసు మోత్కూరు ఆత్మకూరు మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు దర్శనం వెంకన్న అన్నారం సత్తయ్య ఆరూరి ఎల్లయ్య దొడ్డి రవికుమార్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బాధ్యులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పన్నాల శ్రీనివాస్ రెడ్డి మండల బాధ్యులు ఓ సత్యనాథ్ ముప్పా వెంకటరెడ్డి చేపూరి అనిల్ కుమార్ సూరోజు భాస్కరాచారి చేతరాశి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*గుండాల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.*

గుండాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .వెల్మజాల గ్రామంలో ఎమ్మెల్యే భక్తులతో కలిసి వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్వయంగా అన్నం వడ్డించారు.ఆయన గ్రామస్తులతో కలసి కూర్చుని అన్నప్రసాదం స్వీకరించడం ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించింది.వర్షాలు కురిసి చెరువులు నిండటంతో ప్రకృతిని కృతజ్ఞతతో ఆరాధించే సంప్రదాయంగా గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ పూజలలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు బాగుండడం వల్ల పంటలు పండుతాయని, ఫలితంగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.ఈ ఆనందాన్ని పంచుకోవడంలో పూజలు ముఖ్యమైన భాగంఅని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుండాల మండల కేంద్రం, సుద్దాల, అనంతారం గ్రామాలుపలు మండపాల్లో పూజలు నిర్వహించడమే కాకుండా, భక్తులతో ప్రత్యక్షంగా కలసి ఆశీర్వాదాలు పొందారు.గ్రామ ప్రజల సమస్యలను కూడా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారులతో చర్చించడానికి హామీ ఇచ్చారు.సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు కుమ్మరికుంట్ల రాజారత్నం దాస ప్రసాద్ , నూనె ముంతల యాదయ్య, సంఘీ శ్రీనివాస్ యాదవ్, కెమిడీ రవికుమార్, బింగి నగేష్, కాలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పనులు పునః ప్రారంభం

*ఇల్లంతకుంట,ప్రభాతవాస్థానిక*

ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం రోడ్డు మరమత్తులను ఆరంభించినట్లు మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.వారం రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయం కావడముతో మట్టితో చదును చేయించినట్లు పేర్కొన్నారు.అంతేకాకుండా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజి నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి గారు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్ గారు,చిట్టి ప్రదీప్ రెడ్డి,కేతిరెడ్డి నవీన్ రెడ్డి,రెడ్డి అమరేందర్ రెడ్డి,కంకణాల రాంప్రసాద్ రెడ్డి ఉన్నారు.

# వినాయక మండపంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు పూజలు.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామంలో దాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ ను దాస్ యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు ఎడ్ల అనిల్, జనగాం అరవింద్,ఎడ్ల దినేష్,తుడుం అభి,మొలిగే అజయ్,గుండు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పుట్టగొడుగుల పెంపకం పై ప్రత్యేక శిక్షణ..

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకం వాటి నిర్వహణ గురించి శిక్షణ తరగతులను చేపట్టనున్నట్లు అసోసియేట్ డీన్ రజియా సుల్తానా,మష్రూమ్ ప్రొడక్షన్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పెథాలజీ యశస్విని లు తెలిపారు.ఈ నెల 10 వ తేదిన శిక్షణ ఇవ్వబడునని, ఆసక్తి గలవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు 500/ శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ జారి చేస్తామని అన్నారు. వివరాల కోసం ఈ నెంబర్ ను 9494844009 సంప్రదించాలన్నారు..

# ఫ్యాక్స్ చైర్మన్ కు బర్త్ డే విషెస్ తెలిపిన కేటీఆర్

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బండి దేవదాస్,తన మనుమరాలు అద్విత శ్రీ ల బర్త్డేను పురస్కరి ంచుకొని ఎర్రవెల్లి లోని కేటీఆర్ నివాసంలో కుటుంబ సభ్యులతో బండి దేవదాస్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,తన మనుమరాలు అద్విత శ్రీ కి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బర్త్డే విషెస్ తెలిపిన కేటీఆర్ కు ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు గురుపూజోత్సవం

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*

సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు గురుపూజోత్సవం విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి, కవితలు, ప్రసంగాలు, పాటలతో ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలు, సమాజ నిర్మాణంలో వారి పాత్ర గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు పొలాస మల్లేశం, మంజుల, సత్యనారాయణ సామల రమాదేవి , గూడూరు రవికుమార్ , పర్కాల రవీందర్, గంగాభవాని, సిరిపురం జ్యోతి, ఐలయ్య, జంగిటి భానుచందర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనలో ఎల్లప్పుడూ ఎఐటియుసి ముందుంటుంది

**యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్**

**ఎఐటియుసిలో చేరిన ఓసిపి 5 ఉద్యోగులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం ఎఐటియుసి ముందుంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అన్నారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5కి చెందిన ఉద్యోగులు సామెల సుధాకర్, తోట లక్ష్మయ్య, మంథని మల్లేష్‌లు ఎఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఎఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎల్లాగౌడ్ యూనియన్ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కొన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసిపై అనవసరపు విమర్షలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. ఎఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన సంఘం అని, కార్మికుల హక్కుల




సాధనలో గత ఎన్కబె సంవత్సరాలకు పైగా ఎందరో నాయకులు అనేక పోరాటాలు చేసి తమ జీవితాలను త్యాగం చేయడం వల్ల వారి వారసత్వంలో అనేక మంది నాయకులు కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ ఎఐటియుసిని ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు చేరిన వారికి కండువాలు కప్పగా, నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, భక్తి శ్రీనివాస్, బ్రహ్మ చారి, గొడిశెల నరేశ్, అజీం పాషా, ఎరవెల్లి రాజయ్య, కలవేణ రాజేష్, విజయ్, దేవేందర్ రెడ్డి, రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**వెల్ది హెచ్‌ఎం రాపల్లి శ్రీనివాస్**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

సమాజానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. గురు వారం మండల పరిధిలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినాన్ని, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ఉపాధ్యా యులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎస్. వెంకటేశ్వర్లు(తెలుగు), అలాగే మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఎం. శంకరమ్మ(సాంఘికశాస్త్రం), ఇద్దరి ఉత్తమ ఉపాధ్యాయులకు పాఠశాల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర ప్రధానమైనదని, రాధాకృష్ణన్ విద్యా రంగంలో ఉపాధ్యాయుడుగా, విశ్వవిద్యాలయ ఆచార్యుడిగా, ఉపరాష్టపతిగా, రాష్ట్రపతిగా దేశానికి విలువైన సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రుద్రవరం కనకలక్ష్మి ఉపాధ్యాయులు శంకరయ్య, వనజ, సురేఖ, గోవర్ధన్, మజహర్, శంకరమ్మ, వనిత, శ్రీనివాస్, రఘురామ్‌శర్మ, యూనిస్‌పాషా, హరిప్రియ, రజిత, సుదర్శన్‌చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



వినాయక నవరాత్రులను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 61 అడుగుల భారీ మట్టి గణపతిని, అదేవిధంగా టీచర్స్ కాలనీ, భూంనగర్, ఆర్యవైశ్య భవనం, స్వర్ణకార సంఘం, తిలక్ నగర్, జ్యోతినగర్, సుభాష్ నగర్, శ్రీ చైతన్య కాలని, రంగంపల్లి, పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాదాలను ప్రారంభించారు. మండపాల నిర్వహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట ఎరుకల కల్పన రమేష్, కటికనపల్లి రవికుమార్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నదీమ్ తదితరులున్నారు.

# గాయత్రిలో ముందస్తుగా వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్‌గా, వైస్ ఛాన్సలర్‌గా, మన దేశానికి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్ర పతిగా ఎనలేని సేవలు అందించారని, వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించడం జరిగిందని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె. రవీందర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులున్నారు.

# యశోద ఆసుపత్రి లో అరుదైన శస్త్ర చికిత్స

**ఏఐ ఆధారిత రోబోటిక్ సర్జరీలతో విప్లవాత్మక మార్పు**

**వివరాలు వెల్లడించిన ఆంకాలజిస్ట్ నివేద రావు**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో రాజేష్ ఖన్నా అనే రోగికి అరుదైన శస్త్ర చికిత్స చేసినట్లు ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నివేద్ రావు తెలిపారు. గోదావరిఖనిలోని లోటస్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన రాజేష్ ఖన్నా కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతుండేవాడని తెలిపారు. అయితే తన మిత్రుని సహాయంతో హైదరాబాద్ సోమాజిగూడ ఆసుపత్రిలో తనను కలిసినట్లు చెప్పారు. దీంతో అధునాతన డావెన్సీ క్సీ రోబోటిక్ సర్జికల్ సిస్టం ద్వారా కిడ్నీలో ఉన్న సిస్టులను తొలగించినట్లు తెలిపారు. రోగి రెండు రోజుల్లో కోలుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నాడని ఆయన తెలిపారు. రోగి రక్త ప్రసరణ, బీపీ, అవయవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్ఫెక్ట్



అయ్యాడని చెప్పారు. అత్యాధునికి శస్త్ర చికిత్స నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానంతో క్యాన్సర్ నుండి సంరక్షించుకోవచ్చని ఆయన వెల్లడిరచారు. ఈ విలేకరుల సమావేశంలో రేడియాలజిస్ట్ శివ ప్రణీత్, యశోద ఆసుపత్రి ఎజిఎం ఆంజనేయులు, పిఆర్‌ఓ శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# ఆర్జీ I జిఎం కార్యాలయంలో అన్నప్రసాద కార్యక్రమం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం వద్ద నెలకొల్పిన గణేషుని వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆర్జీ 1 జిఎం డి. లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజిఎం సివిల్ నాగేశ్వర రావు, ఏరియా ఇంజనీర్ రమేష్, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మీ బాయి, పర్చేజ్ అధికా అజ్మీరా భీమా, వీరారెడ్డి, హనుమంత రావు, ఇజ్జగిరి రాజు, ఎఐటియుసి పిట్ సెక్రటరీ, ఆలయ కమిటి సభ్యులు వూట్ల దేవాచారి, ఇందూరి సత్యనారాయణ, బాసబోయిన పద్మ, కంచర్ల రమేష్, పల్లె సంతోష్, ఎం. తిరుపతి, ఇండ్ల ఓదెలు, సంపత్, రాజ్ కుమార్, సేవా సెక్రటరీ శిరీష, జాయింట్ సెక్రటరీ బీనా సింగ్, తారా తదితరులున్నారు.

# ముక్కెర సతీష్ కు ఎమ్మెల్యే కవ్వంపల్లి సన్మానం

**మానకొండూర్, ప్రభాతవార్త:**

యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన ముక్కెర సతీష్ ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా ఈ రోజుల్లో ప్రజా జీవితానికి అద్దం. పార్టీ ఆలోచనలు, అభివృద్ధి పథకాలు, ప్రజల సమస్యలపై పోరాటం, నాయకుల కృషి వంటి అంశాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. ఈ బాధ్యతను చేపట్టిన సతీష్ పార్టీ బలోపేతానికి, యువతను ఆకర్షించడానికి, గ్రామాల నుండి పట్టణాల వరకు కాంగ్రెస్ సిద్ధాంతాలను చేరవేయడానికి కృషి చేస్తారని నాకు గట్టి నమ్మకం ఉంది అని అన్నారు. అలాగే ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా వ్యవస్థ కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద ఆస్తి. పార్టీని బలపరిచే ప్రతి యోధుడికి, ప్రతి కార్యకర్తకు ఇది ఆయుధంలాంటిది. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజాస్వామ్య బలపరిచే దిశలో ఈ కొత్త బృందం కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ నియామకాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్యే సోషల్ మీడియా బృందానికి తన పూర్తి సహకారం అందిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మానకొండూరు మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి చలిగంటి సంపత్, చలిగంటి ఓదెలు, రేమిడి శ్రీనివాస్, బుర్ర శ్రీధర్, మాతంగి సహదేవ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోర పెల్లి వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాక్సో కేసులో నేరస్తునికి జీవిత ఖైదు 21 వేల జరిమానా

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో శిలారపు రమేష్ (38) ఉప్పరపల్లి గ్రామంకు పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జీవిత ఖైదుతో పాటు రూ. 21,000/ జరిమానా విధించింది. కేసు వివరాలు ఎండాకాలం సెలవులు ఉన్నందున 2022 జూన్ 2న బాధితురాలు తన తాతమ్మల ఇంటి వద్ద ఆడుకుంటుండగా నిందితుడు రమేష్ అన్నం పెడతానని తన ఇంటిలోకి పిలిచి బలవంతంగా అత్యాచారం చేశాడు ఘటనను ఇంటికి చేరిన తరువాత అమ్మమ్మ, తాతయ్యలకు చెప్పడంతో వారు పొత్కపల్లి స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేసి, ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో దర్యాప్తు జరిపారు. అదే రోజు నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు అనంతరం పూర్తి విచారణ తరువాత న్యాయమూర్తి శ్రీమతి కె. సునీత శిక్షను ఖరారు చేశారు. అదనంగా బాధితురాలికి 5 లక్షల పరిహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికారికి ఆదేశాలు జారీ చేశారు నేరస్తునికి శిక్ష పడటానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు, అలాగే పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సుల్తానాబాద్ సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్ఐ దీకొండ రమేష్, కోర్ట్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జి. రాజు, పీసీ 2332 కృషి చేశారు. ఈ కేసులో శిక్ష ఖరారయ్యేలా కృషి చేసిన అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.